—నేత్ర లరు కుంకము—

సరస్వతి:—అమ్మాయిగారూ! ఎప్పుడు చెబుతూ నేను మీమొహంలో కనిపిస్తున్నదే! ఏమిటట్లా అది.
లక్ష్మమ్మ —ఖానాస్తా! ఏమంటారూ! మొన్న మా యింటాయన చెన్నపట్నం వెళ్లొస్తుగదూ! అప్పుడు టి. గురుస్వామిశెట్టిగారిఅంగడిలో కనుకుంకుమ కొనితెచ్చారు. అది పెట్టుకొన్నాను. అంతే అదే!
సరస్వతి.—అ అడ్రసు నాకుకూడ చెప్పుమా తెప్పించుకుంటాను.
లక్ష్మమ్మ:—టి. గురుస్వామిశెట్టిగారు
144, ఆదియప్పనాయకన్ వీధి, జి. టి. మద్రాసు.

Reg No. 1118.

ఆంధ్రపత్రిక

విడిపత్రిక ఒకఅణా.

316226

Founder ; K NAGESWARA ROW

VOL 31· THE ANDHRA PATRIKA MADRAS, WEDNESDAY, 10-1-1945 No, 232

ధనవంతులు మొదలు
బీదలు వరకు
మా పౌన్‌షాప్‌కు
పారిస్ వజ్రములనే
హెచ్చుగా కోరుచున్నారు!!!
T.S.తంగవేలుపిళ్లై & G.K.సుందరరాజన్
షరాపు వ్యాపారము:
పెద్ద బజారు: తిరుచినాపల్లి:

డుడుమా ప్రాజెక్టు సంప్రదింపులు

ఒరిస్సా మద్రాసు ప్రభుత్వ ప్రతినిధుల సమావేశం

(స్వకీయ విలేఖరి)

కటకము, జనవరి 8: డుడుమా హైడ్రో ఎలెక్ట్రిక్ ప్రాజెక్టు పథకాన్ని గురించిన సమావేశము 8 వ తేదీ ఉదయము ప్రభుత్వ భవనములో జరిగింది. ఒరిస్సా గవర్నరుగారి అడ్వయిజరు జి. ఓ. గోల్డ్ గారున్నూ మద్రాసు గవర్నరుగారి అడ్వయిజరు సర్ ఆర్థర్ గారున్నూ ఇంకా యితర ముఖ్యులున్నూ హాజరు అయినారు.

ఇండియా గవర్నమెంటు ఎలెక్ట్రికల్ కమీషనరు హెచ్. ఎం. మాథ్యూస్‌న్నూ, డిప్యూటీ కమీషనరు కలనల్ ఆర్. ఎల్. ఇవాన్స్‌న్నూ ఒరిస్సా ప్రభుత్వమువారి ఆహ్వానముమీద వచ్చినారు. వీరు ఉభయులున్నూ ఈ విషయములో నిపుణులు. వీరి సలహాలోసము ఒరిస్సా ప్రభుత్వము వారు వీరిని ఆహ్వానించారు. వీరేకాకుండా మద్రాసుప్రభుత్వ ఎలెక్ట్రిక్ శాఖకు అడ్వయిజరులు అయిన సర్ హెచ్. నిహోనాల్డ్, ఈస్టర్న్ స్టేట్సు ఏజెన్సి పి. డబ్ల్యు. డి అడ్వయిజరు పి. లంబిలి, జయపురం సంస్థానము దివాన్ చెలికాని వెంకటరావు గారు, యుద్ధానంతర ప్లానింగ్ కమిటీ కార్యదర్శి ఏ. హెచ్. కెంప్, కోరాపుట్టు కలెక్టరు తెయిలర్, పి. డబ్ల్యు. డి. కార్యదర్శి రాయబహదూర్ బ్రజనారాయణ్, ఒరిస్సా గవర్నమెంటు ఎలెక్ట్రికల్ ఇంజనీరు బి. బి. రావు, అడిషనల్ ఎగ్ కార్యదర్శియున్నూ డుడుమా ప్రధాన పథకాలను ప్రత్యేకముగా చూస్తూన్న సి. గోవిందర్ నాయరు సమావేశములో పాల్గొన్నారు.

సమావేశ ఫలితము ఇంకా తెలియలేదు. కాని అంతా ఆరోగ్యకరముగానే ఉన్నట్లు తోస్తూంది. ఈనాడు, రేపు, ఎల్లుండి ఈ సమావేశము సాగుతుంది. ఈ ప్రాజెక్టును ఒక్క ఒరిస్సా ప్రభుత్వము వారే సాగించవలెననే ప్రజాందోళన బలంగా వుంటూ ఉంది.

ప్రజాందోళనను తెలియజేయడానికి ప్రయత్నాలు జరిగినవి. ఈరోజు సాయంత్రము పెద్ద ఊరేగింపు బయలుదేరింది. ఊరేగింపులో "డడుమా ప్రాజెక్టు మాది" "మా హక్కులను ఇతరులకు

2 వ పేజీ చూడుము

చైనా సైనికులకు అమెరికన్ శిక్షణ



బుడాపెస్టులో నాజీ సేనల సంహారం

ఆస్ట్రియా సరిహద్దుయుద్ధం అటూపోటూగా ఉంది

మాస్కో, జనవరి 8: బుడాపెస్టు ప్రాంతంలో, ఇవ్వాళ, రష్యన్ సేనలు చక్రబంధంలో చిక్కుకున్న జర్మనులను నిర్మూలంచేస్తూ, 130 ఇళ్లను పట్టుకున్నాయి. బుడాపెస్టుకు పడమటా, హంగేరియా జర్మనులు టాంకులనూ, కాల్బలాలనూ తంపాలు తంపాలుగా ఉపయోగించారు. రష్యన్ సేనలు ఆదాడులనన్నిటినీ కూడా తిరగగొట్టివేశాయి. నిన్నను ఈ రంగంలో 90 జర్మను టాంకులు ధ్వంసమయినాయి.

డాన్యూబునదికి ఉత్తరపుగట్టున, కోమరామ్‌కు తూర్పుగా, రష్యనులు చాలా నివాస ప్రదేశాలలోకి తోసుకుపోయారు నిన్నను ఈరంగంలో 1520 మంది జర్మన్ ఉద్యోగులూ, సైనికులూ, ఖైదీలుగా పట్టుబడ్డారు.

ఈ రంగంలో మిగతాచోట్ల చెప్పుకోద్గ మార్పు లేమీలేవు నిన్నను 9 జర్మను విమానాలను కూల్చివేశాం.

హంగేరీలోని ఈస్టర్‌గాం అనే పట్టణం తమకు వశపడిందని జర్మన్లు ప్రకటించారు. డాన్యూబు నదికి ఉత్తరంగా తెగబడిన సోవియట్ సైన్యం వియన్నాకు పోయే బాటమీద నున్న ఇంకో జలరక్షణమీదికి పురోగమిస్తోంది. యీ రక్షణ నిర్మాణము. ఈ నది ఆస్ట్రియా సరిహద్దుకు 15 మైళ్లలో ఉంది. డాన్యూబు అవతలి కట్టపై నాజీ నివహాలు చెదిరి ఉన్నాయి.

అటూ, పోటూ

డాన్యూబునది ఉత్తర కట్టమీది సోవియట్ సైన్యం బ్రాటిస్లావా మీదికి పరుగులు పెడుతోంది. నదికి దక్షిణాన సమీకృతమైవున్న జర్మన్ టాంకులు బుడాపెస్టుపై ఒత్తిడి తగ్గించడానికిగాను అక్కడికి 20 మైళ్ల దూరాన మళ్లీ పోరు ప్రారంభించాయి. దీంతో ఆస్ట్రియాదాపున జరుగబోయే యుద్ధం అటూపోటూగా పరిణమించింది.

బుడాపెస్టునగర నుగ్యంలోని పార్లమెంటు భవనాలనూ, స్టాలిన్ ఎక్స్‌ఛేంజి భవనాన్ని రష్యన్లు పట్టుకున్నారు. అమూలంగా జర్మన్ల ముదురాశ్రయాలకు బందాలు పడ్డాయని అనవచ్చు. పార్లమెంటు భవనం డాన్యూబునది తూర్పుగట్టున నగరానికి మధ్య ఉంది. స్టాలిన్ ఎక్స్‌ఛేంజి భవనం అక్కడికి కొన్నివందల గజాలదూరంలో ఉంది. పెస్ట్ యూనిట ఒక వంతు సోవియట్ల చేతులలో ఉంది. ఆకతలగట్టున ఉన్న బుడాలో రాజభవన ప్రాంతమూ, గెల్లెర్టుగుట్టా జర్మన్ల చేతుల్లో ఉన్నాయి ఇంకా పడమటను జర్మన్లు, సోవియట్ల చేతులలో వున్న 20 మైళ్ల ప్రదేశానికి అడ్డంపడి వాళ్లకు బుడాపెస్టుతో సంబంధంలేకుండా చేయాలని తంటాలుపడుతున్నారు. జర్మన్లిప్పుడు నగరానికి చాలా సమీపంలో ఉన్నారు.

ఒక ప్రకటన ప్రకారం, గడచిన రెండురోజులలో ఒక సోవియట్ బలగం నగరంలో రెండు కిలోమీటర్ల మేర ముందుకు పోయింది. నగరంలోని ఇళ్లు సోవియట్లకు వశమౌతున్నాయి. నగర వాయవ్యదిశను రష్యన్లు జర్మన్ల తీవ్ర దాడులకు చెదరకుండా నిలబడి పోరాడుతున్నారు.

గత శుక్రవారం కనూ గాంధి దంపతులతో గాంధిజీ వాహ్యాళి వెళుతూ వున్న దృశ్యం.

సం॥ రా॥ ములలో నిర్మాణకార్యక్రమము

కాంగ్రెస్‌వాదుల ప్లాను

కాన్పూరు, జనవరి 7: సం॥ రా॥ కాంగ్రెస్ ప్రతినిధులసభ కార్యకర్తయువారు నిన్న సం॥ రా॥ ఎసెంబ్లీ స్పీకరు బాబు పురుషోత్తమదాస్ టాండన్ గారి అధ్యక్షతన సమావేశమైరి. ఫిరోజ్ గాంధి, నాన్‌జర్ అలీసోక్తా, పండిత విచిత్ర నారాయణశర్మ, స్వామి సత్యానంద, ఇంకా నుగ్గురు ఆహ్వానములపై సభకు విచ్చేసిరి.

చర్చ జరిగినమీదట, గత అక్టోబరు 13 వ తేదీన యేర్పాటుపడిన నిర్మాణ కార్యక్రమోపసంఘ నివేదికను సభవారు ఆమోదించిరి

నిర్మాణ కార్యక్రమమునకు ఆధారభూతముగా నుండదగిన సిద్ధాంతములను నివేదిక వివరించుచున్నది. నిర్మాణ కార్యక్రమమును అనుసరించుటయు కొత్త ప్లానును సూచించుచున్నది. గ్రామసేవకులకు యేదో ఒక చేతిపనిలో శిక్షణమొసగి, వారికి స్వయంపోషణ సామర్థ్యము కలుగజేయుటయు, చిన్న పరిశ్రమలను నిర్వహించుట కవసరమగు శిక్షణ మొసంగుటయు ప్లాను ఉద్దేశ్యమై యున్నది. ఖద్దర్, తోళ్లపరిశ్రమ, తివాచీ, పట్టు, కాగితం మున్నగు పరిశ్రమలు ప్లానులో చేర్చబడినవి. నివేదికలో రాష్ట్రము మూడు భాగములుగా విభజింపబడియున్నది. ప్లాను నెరవేరుటకు 5 ప॥ ముల కాలము నిర్ణయింపబడినది. ప్రారంభమున మొత్తం ఖర్చు ఒకలక్ష రూపాయలుగా అంచనా వేయబడినది. కాన్పూరు, అలహాబాదులలో కేంద్ర కార్యాలయములను నెలకొల్పుటకును, రాష్ట్రమంతటిలోను 5 సంవత్సరములలో 1200 కేంద్రముల నేర్పరుచుటకును ప్లాను సంకల్పించుచున్నది.

గత రేపు తిరిగి సమావేశమగును. రేపు డా॥ కే. ఎన్. కాట్జూగారు చర్చలలో పాల్గొనెదరని అనుకొనుచున్నారు.

అమృతసర్ కాంగ్రెసు ప్రముఖులసభ

ఆగస్టు తీర్మానం సమర్థన

అమృతసర్, జనవరి 8: మహాత్ముని నాయకత్వంలో సంపూర్ణంగా విశ్వాసం ఉంచి, ఆగస్టు తీర్మానాన్ని సమర్థిస్తున్నామనిన్నీ ఈ అల్లా కాంగ్రెసు ప్రముఖులు సమావేశమై తీర్మానించారు.

భోపాల్‌లో ఆదివారము ఒకటి సంస్థానంవారు ఏర్పరచారు. ఈ సంస్థానంలో ఆహారపదార్థాలు ఒక చోటికి చేర్చటం అమ్మటం, నిల్వచేయటం, అదుపుపెట్టటం మొదలైన పనులన్నీ ఈ సంఘంవారు చేస్తారు.

మహాత్ముని ఆరోగ్యాభివృద్ధి

సేవాగ్రామ్, జనవరి 8: గాంధి మహాత్ముని ఆరోగ్యము క్రమక్రమముగా అభివృద్ధి యగుచున్నది రాత్రిపూట ఆయనకు బాగా నిద్రపట్టుచున్నది.

సేవాగ్రాములో జనవరి 11 తే ప్రారంభముకానున్న ప్రాథమిక విద్యాసభకు అధ్యక్షత వహింపవలసిందూ స్థానికతాత్మీ సంఘాధ్యక్షులగు డా॥ జకీర్ హుసేన్ గారు గతరాత్రి యిచ్చటికి వచ్చిరి. ఈ సభలో ప్రారంభోపన్యాసమొసంగ గాంధి మహాత్ము డంగీకరించెను.

గ్రామ సేవకుల శిక్షణ శిబిరములో శిక్షణ పొందుటకు యింతవరకు దాదాపు 60 మంది వచ్చియున్నారు. వారి సామానులను బళ్లలో సేవాగ్రాం తెచ్చిరి. వారు వార్ధానుండి నడిచివచ్చిరి. జట్లు జట్లుగా వచ్చిన వీరిని ఐచ్ఛికభటులు సగౌరవముగా తీసికొనివెళ్లిరి. (అ. ప్రె.)

లుబ్లిన్ కమిటీ రష్యన్ల సృష్టి

పోలెండుప్రజల అభీష్టానికది ప్రతికూలం

బొంబాయి, జనవరి 9. "లుబ్లిన్ కమిటీ రష్యా తిరపుడి తమ స్వలాభార్థం రష్యన్లే దానిని ఏర్పరచారు. ఈ సంస్థాన్ని పోలెండునెత్తిన ఎక్కించడంవల్ల రష్యనులు, పోలెండుప్రజల అభీష్టాన్ని అలక్ష్యం చేస్తున్నారు" అని న్యూయార్క్‌లోని పోలిషు అమెరికన్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజ్మరెక్ ఒక ప్రకటన చేశాడు. లుబ్లిన్ కమిటీని, పోలిషు ప్రభుత్వంగా రష్యా ఆమోదించిందన్నవార్తను పురస్కరించుకొని ఈయన ఈ ప్రకటన చేశాడు.

లండనులోని పోలిషుప్రభుత్వమే చట్టసమ్మతమైనదనీ, పోలెండులోని రహస్యోద్యమము కారులూ, సైన్యమూ, నాకా, వైమానిక బలగాలూ అందరూ ఆప్రభుత్వాన్నే అంగీకరిస్తున్నాయనీ, అమెరికాలోని 60 లక్షలమంది పోలులుకూడా ఆ ప్రభుత్వమే తమ ప్రభుత్వమని నమ్ముతున్నారనికూడా రాజ్మరెక్ అన్నాడు

"పెండ్లి పేరయ్యలు"

మదనపల్లిలో ఇరువురి వైశ్యుల అరెస్టు

మదనపల్లి, జనవరి 8, ఒకే అమ్మాయిని వరుసగా ఒకరితరువాత మరొకరికి ఇచ్చి వివాహంచేస్తూ ధనాన్నార్జనచేస్తూన్న ఇరువురు వైశ్యులను, ఆ "వధువును" మదనపల్లి పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ సి. రంగారావుగారు అరెస్టుచేసి రిమాండులో వుంచినారు. ముందు పిల్లనిచ్చి పెండ్లితంతు జరిపి, కొన్నాళ్లు జరిగింతరువాత పుట్టింటికి పిల్చుకు వెళుతున్నామనే నెపంమీద తీసుకువచ్చి అత్తవారుపెట్టిన సామ్యానంతా అమ్ముకొని డబ్బు చేసుకుంటూవున్నారు. ఆ తరువాత పిల్లను అత్తవారింటికి పంపడానికిమారు మరొకరికిచ్చి వివాహం చేస్తూ వచ్చినారు. ఈ విధంగా ఇద్దరు ముస్లిమ్‌కి పెండ్లిచేసినారని తెలుస్తూవుంది. వారు ఈ పరిమీదనే మదనపల్లికి వచ్చేసరికి పోలీసువారు అరెస్టుచేసినారు.

చమురు సమస్య

మిత్రరాజ్యాల విభేదాలకు ప్రధాన కారణమా?

లండన్, జనవరి 8: పరస్పర సహకారాల సందర్భమై మిత్రరాజ్యాలవారు చేసే కృషికి చమురుసమస్య అటంకంగా పరిణమించే అవకాశాలింకా ఉన్నాయని యునైటెడ్ ప్రెస్ విలేఖరివ్రాశాడు.

రష్యా అమెరికాలు తమకు కొత్త సరఫరాలనూ, అవసరమైన ముడిపదార్థాలనూ ఒసగగల ప్రాంతాలను ఏకరూపాన ఆక్రమించి తమ ఆధిపత్యాన్ని ఏర్పరచుకొనేందుకు ప్రయత్నిస్తాయి. తన చమురు నిల్వలను ఉంచుకొనే విషయమై అమెరికా సాదీ అరేబియాతో ఏదో ఏర్పాటు చేసుకోవాలని చూస్తున్నది.

రష్యా రుమేనియాలో చాలాచిత్రంగా ప్రవర్తిస్తోంది. బ్రిటిషువారి పెట్టుబడితో అక్కడ నిర్మాణమైన యంత్రపరికరాలను తన దేశానికి తరలించుకుపోయింది. ఇప్పుడు ఇంకొక కొత్తవిషయం విన వస్తోంది. చమురు సందర్భంలో రాయితీలు అధికంగా ఇవ్వవలసిందని ఇరాన్‌ను రష్యా ఒత్తిడి చేస్తోందట

మాస్కోకు వచ్చే, పోయే విదేశీయులు రష్యన్లవద్దనుంచి అనుమతి తీసుకోవాలనీ, ఇరాన్ రాజకీయ పరిస్థితిపై రష్యాకు ఇట్టి అధికత్వం ఉందనీ 'సండే స్టాండర్డ్' ఇవ్వాళ బయటపెట్టింది.

అట్లాంటిక్ ప్రణాళితప్రస్తావన

పసిఫిక్ రిలేషన్స్‌సభలో విజయలక్ష్మి హెచ్చరిక

హాట్‌స్ప్రింగ్, జనవరి 7: సమానత్వం వల్లనే లోకప్రజలు ఏకంకాగలరు. అయితే ఇంగ్లండు అమెరికా బాంధవ్యంవల్ల అలాటి సమానత్వం ప్రతిఫలించటం లేదని పసిఫిక్ రిలేషన్స్ ఇన్‌స్టిట్యూట్ సభవారు వక్కాణించారు.

అట్లాంటిక్ చార్టరులోను నాలుగు స్వేచ్ఛల నిర్వచనంలోను ఏ భాగాలు వెల్లడించారో వాటిని విడనాడరాదని విజయలక్ష్మిగారు చెప్పారు. లోక ప్రజల సంబంధాలు నైతిక స్వరూపం తొలగుతున్నవనీ యునైటెడ్ స్టేట్సుగానీ యునైటెడ్ కింగ్డంగానీ ఈసంగతి మరచి పోరాదని విజయలక్ష్మి హెచ్చరించింది.

అంతర్జాతీయంగా కొన్ని ఇక్కట్టులు వచ్చినా అట్లాంటిక్ ప్రణాళికే శాంతి కాధారంగా ఉండవలెనని బ్రిటిషు ప్రజలు విశ్వసిస్తూనే ఉన్నారని బ్రిటిషు ప్రతినిధి చెప్పారు. సర్వ ప్రజల స్వేచ్ఛకు సంబంధించినంతలో అట్లాంటికు చార్టర్ ఉన్నాలేనటేనని విజయలక్ష్మి, కుంజ్రూ, సిద్దికీగారలు అన్నారు. ఫిలిప్పైనదీవులు, జావా, సయాం, ఇండోచైనా, కొరియా మొదలైన చోటిని బ్రిటనూ ఆక్రమించకూడదు. అమెరికా ఆక్రమించకూడదు అంతర్జాతీయ సంస్థ ఒకటి ఈ పని చేయటం తగదూ, మూర్ప్రాచ్య ప్రతినిధులకూ ఇవ్వమని సిద్దికీగారు చెప్పారు.

జపాను చర్చ

జనవరి, 8: ఇవ్వాళటిసభలో జపానును ఆర్థికంగా అదుపుచేసే సంగతి చర్చకు రాగా తీవ్రభేదాలు పొడసూపినవి. జపానుకు తయారీని అదుపు చేయాలనుచున్నారు కాని ఎలాగ అనేది తేలలేదు.

జపాను ఓడిపోగానే నిరాయుధం చేయటం తేలికనే భావించారు. అయితే మళ్లీ సాయుధం కాకుండా ఏంచేయాలి అన్నప్పుడే భేదాభిప్రాయాలు తెలిసినవి. అల్యూమినియం పరిశ్రమవంటి 'ముఖ్యపరిశ్రమలు' జపానులో నాశనచేస్తే మంచిదని అమెరిక్, బ్రిటిషు ప్రతినిధులన్నారు. అలా చేస్తే వాటికి బదులు మరికొన్ని పుట్టుకురావచ్చును. అల్యూమినియం బదులు మగ్నీషియం రావచ్చునని బ్రిటిష్ పారిశ్రామిక వేత్త ఒకడు చెప్పాడు.

ఈవిషయంలో సంయుక్త జాతులకే ఏకాభిప్రాయం కుదరక పోవటం అంటున్నారు. కొన్నేళ్ల తరువాత సంయుక్త జాతులకి విసుగుపుట్టి సైనికులను తరించుకుపోయి జపాన్ పారిశ్రామికులతో వ్యాపారం సాగించవచ్చునని ప్రతినిధులు చెప్పారు.

అన్ని జాతులు కాంతిగా ఎల్లకాలమూ ఉండేట్టు కట్టడి చేయడానికి లోకపన్థ అంటూ ఒకటి ఉంటేనేగాని ఏ ఒక దేశానికో నిరాయుధం చేసి బోసి చాలా కష్టమని దాపరిస్తుందని తేల్చారు.

యుద్ధం అయినతర్వాత జపానునుంచి తగిన పరిహారం వసూలు చేయవలసి ఉం

(2 వ పేజీ చూడుడు)

సంతానం తప్పక కలుగును

నుందు ఖరీదు రూ. 3 లు మాత్రమే

వివాహం విన తర్వాత చాలాకాలంవరకు బిడ్డలు కలుగని స్త్రీలు మా మందును వరసగా యేడు రాత్రులు పుచ్చుకొన్న సంతానవతు లగుదురు. 7 రోజులు భర్తసంబంధం లేకుండ మా "ప్రెగ్నాల్"వాడవలెను. 8వ రాత్రినుండి నియమం అక్కరలేదు. ఆమె గర్భవతియగును. ఈ మందు వేలమంది స్త్రీలకు సంతానభిక్షపెట్టింది.

ఒక "ప్రెగ్నాల్" సీసాలో 7 మోతాదులుండును.
వెల రు. 2/8/- పోస్టేజి రు. 0-9-0 వేరు.
ఆర్డర్లను యీదిగువ అడ్రసుకు పంపుకోండి:—
లేడీ డాక్టర్, జెనానా దవాఖానా,
పి. డి. టి. పో. బా. 34, ఢిల్లీ. 1 (2-30)
LADY DOCTOR, ZENANA DAWA KHANA,
C. D. T. Post Box 34. DELHI.

మాజినోరేఖలో గండి

రున్‌స్టెడ్ వ్యూహం: రాయిటర్ విలేఖరి వ్యాఖ్య

లండన్, జనవరి 8: పశ్చిమరంగములో పథకంలోసరం వెతుకుతూ రెండు ప్రతిఘాతసేనలు వున్నట్లు స్ఫురిస్తున్నదని రాయిటర్ మిలిటరీ విలేఖరి వ్రాస్తున్నాడు. మిత్రసేనల పథకం అంతా తారుమారైందని ఆదివారం ఉదయం "సాఫ్" నుంచి విలేఖరులు వార్తలు పంపినారు. ఆదివారం సాయంత్రం ఫీల్డ్‌మార్షల్ మాంట్గొమరీ రున్‌స్టెడ్ తన ప్రధాన లక్ష్యాలను సాధించలేడని చెప్పినారు.

అయితే ఇకముందు సంగతి ఏమిటి? రున్‌స్టెడ్ మొదటి ఎత్తు పారలేదుగాని గొప్ప వైతిక విజయాన్ని సాధించినాడు. అటు జర్మనీలోనూ, ఇటు రణరంగంలోనూ జర్మన్‌ల ఉత్సాహాన్ని బాగారేకెత్తించ కలిగినాడు. ఎంతనష్టం అయినా సరే ఆ ఉత్సాహాన్ని అలా నిలబెట్టవలసిందని అతనికి ఉత్తరువులు ఇందువల్ల రున్‌స్టెడ్ రెండోఎత్తును తెలుసుకోడానికి కొంత వీలు ఉంది. ఆయన ఆత్మరక్షణ యుద్ధానికి దిగడు. ఎక్కడో ఒకచోట ఎదురుదాడులను సాగించుతూ వుంటాడు. ఆల్సేస్ లోనా, హాలెండులోనా అన్న విషయం ఆయన ఎంతవరకు సైనికబలాన్ని సమకూర్చుకో కలుగుతాడు అనే విషయం మీద ఆధారపడివుంటుంది.

అమెరికా ప్రథమ, తృతీయ సైన్యాల మధ్య ఎడం 9 మైళ్లల్లోపునే వుందని అనధికారవర్గాలు ప్రకటించిన రణరంగంలో వున్నవారు మాత్రం ఈ ఎడం 12 మైళ్ల వరకూ వుందంటున్నారని రాయిటర్ విలేఖరి వ్రాస్తున్నాడు.

రాక్‌ఫోర్టుకు నాలుగుమైళ్లు దక్షిణంగా వున్న బురేలో జర్మన్‌లు పీరం వేసుకొనివున్నారు. ఇక్కడ్నుంచి మిత్రసేనలు జర్మన్ ఫిరంగి కాల్పుల ఫలితంగా ఉపసంహరించుకోవలసివచ్చింది.

సెంట్ ఎత్ – లారోచ్‌రోడ్డుమీద 15 మైళ్లు వెడల్పున అమెరికన్ తృతీయ సైన్యం విజృంభించింది. సాల్మెచాటూకు పైబుతిగా వున్న ఒక ప్రధాన స్థావరాన్ని, లారోచ్‌కి ఈశాన్యంగా నాలుగు మైళ్లలో వున్న డోన్ చాంప్‌నూ అమెరికన్ సేనలు ఆక్రమించాయి.

బ్రిటిషుసేనలు పోరాడుతూ వున్న రంగంలో నాజీలు కొంచెం వెనక్కి తగ్గినారని రాయిటర్ ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు.

జెన్లోకు ఉత్తరంగా 12 మైళ్లలో మూస్‌నదిపై వాన్‌సమ్ వద్ద జర్మనులు ఏర్పరచుకొన్న స్థావరాన్నుంచి జర్మన్ సైనికులను మిత్రసేనలు తరిమివేసినవి. ఇందువల్ల పశ్చిమరంగం ఉత్తరభాగంలో పోరాడుతూవున్న బ్రిటిషు-అమెరికన్ సేనల వేరుచేయాలనే శత్రుప్రయత్నం భగ్నమైంది.

రైన్‌రంగంలో జర్మన్‌లు ఆకస్మిక దాడి సాగించినారు. రైన్ పశ్చిమ వొడ్డున స్ట్రాస్‌బర్గ్ - ములోహౌస్ మధ్య జర్మన్‌లు ఏర్పరచుకొనిన స్థావరంనుంచి రైన్-రోన్ కాలువమీదుగా స్ట్రాస్‌బోర్గు వైపున ఈ దాడి జరిగింది. రోడ్ మీదవున్న శిథిలాలవల్ల జర్మన్ పురోగమనం ఆగిపోయింది. స్ట్రాస్‌బోర్గుకు 15 మైళ్ల దూరంలోవున్న హోర్బ్ షీమ్‌ను జర్మన్‌లు చేసినతరువాత మిత్రసేనలు ఎదురొక్కని నాజీల తరిమివేసినవి.

మొదటి ఫ్రెంచిదళం ఎదురు దాడులు జరుపుతూవుందిగాని పరిస్థితు లీ రంగంలో చీకాకుగా వున్నాయి.

ఆర్డెనెస్ ప్రాంతంలో ఫీల్డుమార్షల్ రున్‌స్టెడ్ సేనకు తూర్పుగా మిత్రసేనలు 2,000 గజాల జాగాను ఆక్రమించినవి.

ఉత్తరంగా వున్న అమెరికను సేనలు నైరృతిగా రెండున్నర మైళ్లు పురోగమించినవి. బాస్టాన్‌కు నైరృతిగా వున్న ఫామిషుర్జ్‌ని జనరల్ పాటన్ సేనలు ఆక్రమించినవి. ఇతర రంగాల్లో మార్పు ఏమీ లేదు.

ఆర్డెనెస్ ప్రాంతంలో మిత్రదళాలు జర్మన్ సప్లయి మార్గాల్లో ఒక మార్గాన్ని మూడుచోట్ల గండికొట్టినవని హెర్బర్ట్ హూవర్ కార్యాలయ ప్రకటనవల్ల తెలుస్తూవుంది.

స్టావెన్స్కీకి వామదిశగా అమెరికన్ సేనలు 3,000 గజాల ప్రాంతాన్ని స్వాధీనం చేసుకొన్నవి.

ఆల్సేస్‌లో నాలుగు జర్మన్ దాడులు ప్రారంభమైనవి. రైన్‌ను దాటిన జర్మన్ దళం ఇంకా బలపడలేదు.

ఏసెన్ హూవర్ కార్యాలయ ప్రకటన

ఆల్సేస్ మైదానంలో స్ట్రాస్‌బోర్గుకు 20 మైళ్లు దక్షిణంగా ఒకశత్రుదళం టాంకుల సహాయంతో ఉత్తరముఖంగా దాడి చేసినది. అందువల్ల విటర్‌హమ్, ఫ్రీసన్ హీమ్‌లనుండి మిత్రసేనలు వెనుకంజవేయవలసి వచ్చెను. ఈపట్టణాలకు ఉత్తరంగా యుద్ధం సాగుతూవుంది.

జర్మన్ ప్రకటన

విస్సెంబోర్గుకు దక్షిణంగా జర్మన్‌లు మాజినోరేఖ చొచ్చుకు లోనికి వెళ్లినారనీ, ప్రథమ అమెరికన్ సేన రంగంలో జర్మన్‌లు తమ స్థావరాలను నిలవదొక్కుకున్నారనీ జర్మన్ ప్రకటన తెలుపుతూ వుంది.

గాంధి, జిన్నాల అనంతరం

పోతన్ జోసఫ్ వ్యాసం

ఢిల్లీ, జనవరి 8: 'ఈ నాయకులు పోతే ఏమవుతుంది' అనే శీర్షికతో డాన్ పత్రిక సంపాదకుడు పోతన్ జోసఫ్ ఇండిపెండెంట్ ఇండియా పత్రికలో వ్రాస్తూ ఇలా జోస్యం చెబుతున్నాడు:

గాంధీజీ తరవాత కాంగ్రెసు విచ్ఛిన్నమవుతుంది. జిన్నా తరవాత కాంగ్రెసులాగా విచ్ఛిన్నం కాకున్నా నాయకత్వం పడిపోతుంది. గాంధీగారు నాలాగకాల ప్రాంతీయతలనీ అదుపుపెట్టారు. అందరినీ శాసించే మొగల్ పాద్షావంటివాడీయన - గాంధీగారు లేకపోతే సర్దార్ వల్లభాయిపటేలు గుజరాతులో ఫోటానాయకుడవుతాడు.

యు. పి. లో నెహ్రూమాట ఆలకిస్తారు. కాని పంజాబులో పలుకుబడి తగ్గవచ్చు. పాట్నాకుతూర్పుగా వెళ్లిన కొద్దీ నెహ్రూ పలుకుబడి తగ్గుతుంది. బోసుంటే బెంగాలుకు కొంత అభిమానం ఉంది. నెహ్రూ భారతనాయకుడని బెంగాల్ హర్షించదు గాంధీగారు లేకుండా రాజగోపాలాచారి ఉన్నందువల్ల బలం ఏమీ ఉండదు భారమనిపిస్తాడు. అయితే గాంధిగారిభారం అటగట్టుకోకుండా రాజాజీ స్వతంత్రించి ఉంటే ఇంత దివాలా కాకుండా కాపాడేవాడేమోనని అప్పుడప్పుడు అనిపిస్తూఉంటుంది. సార్కర్లు చెప్పిన హిందూపునరుద్ధారకుడికి అఖిలభారత ప్రాముఖ్యం ఉండేది.

జిన్నాపోతే లీగు ఏమవుతుంది. ముస్లిం మెప్పువస్తేటట్లు తగా మాత్రం విచ్ఛిన్నం కాదు.

ప్రకటన

మహబూబ్‌నగరు (N. S. Ry.) లో మా ఆంధ్రదిన, సచిత్రవార, భారతీ పత్రికలను వారి స్వంత బాధ్యతపై అమ్ముటకు శ్రీ యస్. చంద్రయ్య గారిని మా న్యూస్ వెండరుగా ది. 2-1-1945 తేదీ నుండి నియమించినాము.

మే నే జ రు.

గంటల పంచాంగం

తారణ సం॥ పుష్య బ॥ ఏకాదశి 1945 సం॥ జనవరి 10 బుధవారం బ॥ ఏ ప 10-55 అనూ రా 2-45 వర్జ్యం లేదు.

బ॥ ద్వాదశి జనవరి 11 గురువారం సు॥ ద్వా ప 11-54 జ్యే తె 4-0 వర్జ్యం ఉ 8-36 మొ 10-17 వరకు.

ఆంధ్రపత్రిక
తారణ సం॥ పుష్య బ॥ ఏకాదశి
బుధవారము

పాలకొరత

మదరాసు నగరం నుండి యుద్ధభయంచే వెడలిపోయిన ప్రజ తిరిగివచ్చి జనసంఖ్య యిబ్బడియై నప్పటినుండి పాలకొరత నానాటికి హెచ్చుచుండెనే గాని తగ్గలేదు. "మంది ఎక్కువయితే మజ్జిగ పలుచనా" అన్న సామెత మదరాసులో పాలకు బాగా వర్తించింది. పాలనబడు తెల్ల నీళ్ళతోనే మదరాసు వాసులు సంతృప్తి చెందవలసి వస్తున్నది. ఆహారంలో బలకరమగు పాలు లోపించినదో ఆరోగ్యం చెడి, అనేకవిధాల నష్టం కలుగగలదని ఎంచి, ఈనాటికైనా మేయరు ఆహ్వానంపై అధికారులు అధికారేతర పెద్దలు కలసి యీ ముఖ్యసమస్యను గూర్చిచర్చించుట శుభసూచనగ ఎంచవచ్చును.

ఈసభోపన్యాసములవల్ల తేలిందేమంటే, పాలకొరతనుగూర్చి, అందుకుగల నివారణోపాయాలను గూర్చిఅందరు ఒకేరీతి అభిప్రాయపడిరి. కాని ఆఅభిప్రాయాలనుఅమలుజరుపుట ఎన్నడో, ఎంతకాలంలోగా యీ యిబ్బంది తొలగగలదో సూచన లగుపడవు. పశువులు చాలకుంటే, సింధురాష్ట్రం నుండి తెప్పిస్తున్నామని ప్రభుత్వప్రతినిధులు చెప్పిరి. కాని అవి నెలకు 50 వంతున మాత్రమే వస్తున్నాయి. వచ్చినవి ముందుగా హోటళ్ళకు సైనిక గవ్యశాలకు పోతున్నాయి. వారికోటా 200 అయిన పిమ్మటనే మదరాసు సివిలు ప్రజలకు ఆవులసప్లయి జరుగగలదన్న విషయం వారు తెలుపలేదు. అనగా యింకా కొన్ని నెలల వరకు సింధు ఆవులు మదరాసు నకు రాజాలవు.

ఇక ఉన్నపశువులకు మేత గూర్చి, ప్రత్యేక విచారణోద్యోగి సిఫారసులన్ని ఆలోచన యందున్నాయనే రిజిస్ట్రారుగారును స్టాటుబ్రవునుగారును తెలిపిరిగాని, అవి ఎపుడు అమలు జరిగేది తెలుపరయిరి. ఇతరరాష్ట్రాల నుండి మేతసరకు దిగుమతియగుటకు గల చిక్కులను గూడ వారు ఏకరువు పెట్టిరి. ముఖ్యమయిన ప్రతిబంధకం రవాణా యేర్పాటులు. అది తొలగించుటకు రైల్వేవారితో ఎట్టి ఏర్పాటులు జరిపినది తెలుపరయిరి. ప్రత్యేకోద్యోగి సిఫారసులుచేసి సుమారు ఒకసంవత్సరం కావస్తున్నది. నగరంలో దుస్థితి హెచ్చుతున్నది. ప్రభుత్వచర్యలు అతిమందంగా నడుస్తున్నట్లున్నాయి. అన్నివిషయాలు ఆలోచన యందున్నాయనడమే గాని, ఫలానిపని వెంటనే చిక్కుతొలగించగలది చేసేమని ప్రభుత్వప్రతినిధులు చెప్పలేకుండా యున్నారు. కాని, వారు ఒక్కటి మాత్రంరూఢిగా చెప్పిరి. పశుగ్రాసనిత్తనములుచితంగా రయితులకిచ్చుటకు చంగల్పట్టుజిల్లాలో రూ 200 ఖర్చుమంజూరు చేసిరట. సుమారు 10 లక్షల జనం గల మదరాసు నగరానికిపాలుసప్లయి చేయవలసిన పశువుల మేతకై, గ్రాసం పెంచుటకు విత్తులు యిపుడు పంచుటకు ప్రభుత్వంవారు ఉత్తరువు చేసిరి ఈ విత్తులు మొలిచి, గ్రాసమేర్పడి, అది మదరాసు పశువులకంది, అని పాలుయిచ్చువరకు ఓపికతో వేచి యుండాలని ప్రభుత్వంవారి యూహ కాబోలును.

నగరంలో పాలు ఆహారంగా కాక, యితరవిధములగు మిఠాయిలకు కోవాలకు ఐసుక్రీములకు ఉపయోగించరాదని నిషేధింపదలచినట్లు అధికారులు సూచించిరి. అదిమే లే. కాని మొత్తురంగ ముదల్యారు చెప్పినట్లు కాఫీహోటల్సు, హోటల్సులో పాల వాడుకను ప్రభుత్వంవారు తగ్గించినదో, కేవలం కాఫీరూపంలోనుండు పాలపైనే ఆధారపడియుండు కొందరికి చాల యిబ్బందికలుగును. నగరంలో వచ్చిపోయే జనసంఖ్య విపరీతంగా పెరిగింది వారికి హోటల్సే ఆధారం. కనుక హోటల్సుపై నిషేధాలు అమలుజరిపిన ప్రజల కష్టం అధికమగునే కాని తగ్గదు. పశుమేతను త్వరగా యుద్ధానికిపూర్వంఫరలకు తెప్పించియిచ్చి, చేరువ గ్రామాలందు గవ్యశాలలకు సహకారసంఘములకు ప్రభుత్వంవారు అన్నివిధముల తోడ్పడి, త్వరలో నగరానికి పాలసప్లయి ఎక్కువగునట్లు కృషి చేయ, నిన్నటిసభలో నేర్పడిన స్థాయిసంఘంవారు శ్రద్ధతో పని చేయవలసియుండును. అట్టి సౌకర్యమేదయిన త్వరలో జరిగినదో మేయరు తలపెట్టిన యీ సభ ఫలించినదనుకోవచ్చు.

'తిండి' సమస్య

గత పది సంవత్సరాల్లోనూ భారతదేశం జనాభా పది కోట్లు పెరిగిందనీ, ఈ రెండు జనం పెరిగిపోతూవుండే భారతీయులు 'నిత్య ఏకాదశి' అనివార్యం అనీ పాత్రికేయ 'ప్రాజ్ఞులూ' బెదురు పెట్టినారు. బెంగాల్ క్షామం గురించి ఏ నిమిషంలో ప్రస్తావించినా ఇండియా కార్యదర్శి ఎమెరీ జనాభా పెరుగుదలే ప్రధానకారణం అంటూ వచ్చినారు. యుద్ధానికిముందు ఏర్పడిన అసాధారణ పరిస్థితులు నేటి రాబోయేసమస్యకు కారణం అని భారత ప్రభుత్వాధికారులు, కొందరుజనధారనిపుణులూ అంటూ వచ్చినారు. ఈ వివిధాభిప్రాయాలను స్థూలంగా గమనిస్తే కొన్ని విషయాల్లో నైనా మీంటరి మధ్యా ఏకాభిప్రాయం ఉండనిస్తుంది గాని సూక్ష్మంగా పరిశీలిస్తే ఏ ఇద్దరు నిపుణులూ ఒకే అభిప్రాయాన్ని ప్రకటిస్తున్నట్లు లేదు.

భారతదేశ ఆహారసమస్యను పరిశీలించి కేంద్రప్రభుత్వం తరపున ఒక నివేదిక తయారుచేసి ఆహారలేమి లేకుండా చేయుటానికి తరణోపాయాన్ని చూపిన గ్రిగరీగారు ఈ జనాభాను ఏంచేయాలో తెలియజంలే దన్నారు. ఇండియాప్రభుత్వం మూడా కార్యదర్శి గత వారం అర్థశాస్త్రజ్ఞుల సంప్రదింపు సంఘంలో "మన జనాభా ఇప్పటికన్నా సగానికి సగం పెరిగినా, పంటలను ఎక్కువగా పండించి, అందర్నీ మనమే పోషియంచుకోగలం" అన్నారు. జనాభా తగ్గాలని పోషపెట్టే ముందు ఈ సంగతిని గ్రహించాలనికూడ వీరు హెచ్చరించినారు.

"ఎక్కువ పంట పండించవలసిగితే జనాభా పెరగకుండా అదుపుచేయవలసిన అవసరం ఏమీ లేదు. ఇప్పటికన్నా సగటు హెచ్చుగా పంటలు పండించడానికి ఎన్నో వీల్లు వున్నవి. యూహా అయితే లేకుంటే ప దేళ్లు చాలు" అన్నారు.

ఎక్కువగా పండించడానికి తగిన సౌకర్యాలన్నీ ఎంచి, లాభసాటి ధరలు కలిగితే ఇప్పటి పంటకు రెండింతలు మూడు హెచ్చుగా పండించ వచ్చునని ఐరేగట్‌గారి నమ్మకం. సామ్రాజ్య వ్యవసాయ పరిశోధకసంఘానికి ఉపాధ్యక్షులుగా వుండి ఏడు వారర దేశ వ్యవసాయ ప్రస్తుతస్థితి, భావి అభివృద్ధి విషయములలో సాంగోపాంగంగా పాండిత్యం సంపాదించినారు. అందుచేత వీరి నమ్మకాన్ని ప్రశ్నించవసరంలేదు.

కాని ప్రభుత్వంవారు పంటల నభివృద్ధిచేయడానికి అవసరమైన పనులను చేస్తారా? ప్రభుత్వంవారి ప్రస్తుత పునర్నిర్మాణ ప్రణాళికలు ఆశాజనకముగా నున్నవా అంటే లేదు అనే చెప్పవలసివస్తుంది. నానా పరిశ్రమల వ్యాప్తికోసరం 29 కమిటీలు ఏర్పాటైనవని. అవి కారులు అనవచ్చును. కాని, ఏ సమస్యా పరిష్కారాన్నయినా సరే ఎదుర్కొన నిష్ఠం లేనట్టుగా ఇలాంటి సంఘాలు రంగంమీదకు వస్తవని విజ్ఞుల అభిప్రాయం.

వారతదేశం రుష్యగర్భ అని పేరు పొందింది. కాని ప్రజలు మాత్రం ఏనాడూ పస్తుగా ఇంతవిని. నుపింది యుండలేదు. సంపద రుష్యుపైగాక, సత్వినియోగం లేనందునే దారిద్ర్యులకు అన్నవస్త్రాలు లభించనందేము. దారిద్ర్యాపనయనం అను గురించి ప్రసంగించుచూ, గ్రిగరీగారు, పరిశ్రమాభివృద్ధిగా ప్రజలకు పుష్కలంగా పని పరిశోధనంతర ఆహారం కావాలి అన్నారు. దేశంలో ఉత్పత్తి అయ్యే వారిత్రాలు పప్పులను దేశంలోనే నిల్వచేయాలి అనుచు పంచే ప్రజల జీవిత ప్రమాణం ఎక్కువ కావాలన్నారు. సర్ ఏ. చాలీగారు 'ప్లానింగ్' లక్ష్యాన్ని వివరిస్తూ అందరికీ జీవిత ప్రమాణం సమానమైనదే ఏర్పరచుటయే అన్నారు. అన్నల్లాలకోసూ, భావాల్లోనూ లోపం ఎన్నటూ వుండదు. కాని సరియైన సమయంలో సత్రపనైన మార్గాల్లో పథకాలను అమలు జరుపుటలోనే అసలు సమస్య వుంది.

భారతదేశం మొత్తంగా వ్యవసాయదేశం అన్న విషయాన్ని పథకరచయితలు విస్మరింపరాదు. భారతదేశ ఆర్థికవికాసం సరిగ్గా ఉండాలంటే - భారత గ్రామాలు అభివృద్ధిచెందాలి. అగర్వాలాగారు రచించిన 'గాంధీ ప్రణాళిక'లో సూచించినట్లు 'వైయక్తిక ఆర్థికస్థితి' చక్కబడితేనే భారతదేశం ఆర్థికస్థితి చక్కబడుతుంది. ఎనుక పథక నిర్మాతలు భారత వైయక్తిక అభివృద్ధిచూస్తారు. గ్రామాంతర గ్రామ అభివృద్ధి మరచిపోయినట్లు కనుపడుతుంది. ఆ నాడు చిందినదుస్థా పుంటుంది. జనాభా పెరిగిపోతున్నదనే భయమూ అవసరంలేదు.

స్వీబో మిత్రవశం

కలదాన్‌లో సంకుల సమరం

కాండీ, జనవరి 8: స్వీబో ముఖంగా పురోగమిస్తున్న 14 వ సైనికదళం మాండలేకి 70 మైళ్ల దాపున చేరినది. స్వీబోకు రెండు వైపులకూంచీ మిత్రసేనలు ఏర్పడింది, అని అసోసియేటెడ్ ప్రెస్ ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు.

స్వీబోరంగంలోని ఆగ్రదళాలు పట్టణానికి ఈశాన్యంగా పాలుసుమైళ్లదాపుకు చేరినవని ఆగ్నేయ ఆసియా కార్యాలయ ప్రకటన.

జనవరి 7 వ తేదీన నాల్గవదళానికి చెందిన భారతసైనికులు నగరంలో ప్రవేశించినాడ- అని అసోసియేటెడ్ ప్రెస్ వార్త.

బుతాలిన్‌ను ఆక్రమించడానికి ప్రారంభమైనదాడి జఱుపుచుగానే సాగుతూ వుంది.

అరకాన్ రంగంలో జపానుసేనలు కాలడాన్ లోయలో బాగుగా ప్రతిఘటన సాగిస్తున్నవి. ఉత్తర అరఖాన్‌లో మిగిలివున్న శత్రుసేనలకుగల రక్షణమార్గం ఈ కలడాన్ లోయ ద్వారానే వుంది కనుకనే ఈప్రాంతంలో జపాను సైనికులు అంతే ఘోరంగా యుద్ధంచేస్తూ వుండవచ్చు.

తయూట్టాదిన్ - మియోహాంగ్ రోడ్డు మీద జపానుసేనలు గతరాత్రి గావించిన దాడిలో ఆర్టిలరీదళంకూడా ఉపయోగింపబడింది. శత్రువును ప్రతిఘటించి వెనక్కు తరిమివేసినా, ఇంకా ఆప్రాంతాన్ని వదలలేదని ఆగ్నేయ ఆసియా సైనిక ప్రకటన. ఇకరంగాల్లో గస్తీచర్యలు మాత్రం సాగుతూవున్నవి.

శత్రువిమానదాడి

యూపై 20 శత్రు విమానాలు దాడి చేసినవి. కాని నష్టం ఏమీలేదు.

ఆక్యాబ్‌కు తీశాన్నంగా మిత్రవిమానాలు దాడిజరిపి మంచిఫలితాలను సాధించినవి. అరకాన్ రంగంలోనూ మిత్రవిమానాలు జపాన్ సేనలపై తీవ్రదాడి జరిపినవి.

సర్ జేమ్స్ గ్రిగ్‌కు మిడ్లాండ్ బాంక్ ఛైర్మన్ పదవి

లండన్, జనవరి 8: లండన్ భారతదేశ ప్రభుత్వ ఆర్థికసభ్యుడుగా పనిచేసిన సర్ జేమ్స్ గ్రిగ్ ప్రభుత్వోద్యోగానికి పదవీ విరమణ చేసినవారు మిడ్లాండ్ బాంకుకు ఛైర్మన్‌గా పోతాడని అనుకుంటున్నారు బ్రిటన్లోని పెద్దబాంకులు ఐదింటిలో ఇదొకటి

పంజాబుమంత్రివరణం

లాహోరు, జనవరి 9: సర్ చోటూరాంగారు, పంజాబు రిహబిలిటేషన్ మంత్రి సేవ చనిపోయింది.

పనచ్చునని ఐరేగట్‌గారి నమ్మకం. సామ్రాజ్య వ్యవసాయ పరిశోధకసంఘానికి ఉపాధ్యక్షులుగా వుండి ఏడు వారర దేశ వ్యవసాయ ప్రస్తుతస్థితి, భావి అభివృద్ధి విషయములలో సాంగోపాంగంగా పాండిత్యం సంపాదించినారు. అందుచేత వీరి నమ్మకాన్ని ప్రశ్నించవసరంలేదు.

కాని ప్రభుత్వంవారు పంటల నభివృద్ధిచేయడానికి అవసరమైన పనులను చేస్తారా? ప్రభుత్వంవారి ప్రస్తుత పునర్నిర్మాణ ప్రణాళికలు ఆశాజనకముగా నున్నవా అంటే లేదు అనే చెప్పవలసివస్తుంది. నానా పరిశ్రమల వ్యాప్తికోసరం 29 కమిటీలు ఏర్పాటైనవని. అవి కారులు అనవచ్చును. కాని, ఏ సమస్యా పరిష్కారాన్నయినా సరే ఎదుర్కొన నిష్ఠం లేనట్టుగా ఇలాంటి సంఘాలు రంగంమీదకు వస్తవని విజ్ఞుల అభిప్రాయం.

భారతదేశం రుష్యగర్భ అని పేరు పొందింది. కాని ప్రజలు మాత్రం ఏనాడూ పస్తుగా ఇంతవిని. నుపింది యుండలేదు. సంపద రుష్యుపైగాక, సత్వినియోగం లేనందునే దారిద్ర్యులకు అన్నవస్త్రాలు లభించనందేము. దారిద్ర్యాపనయనం అను గురించి ప్రసంగించుచూ, గ్రిగరీగారు, పరిశ్రమాభివృద్ధిగా ప్రజలకు పుష్కలంగా పని పరిశోధనంతర ఆహారం కావాలి అన్నారు. దేశంలో ఉత్పత్తి అయ్యే వారిత్రాలు పప్పులను దేశంలోనే నిల్వచేయాలి అనుచు పంచే ప్రజల జీవిత ప్రమాణం ఎక్కువ కావాలన్నారు. సర్ ఏ. చాలీగారు 'ప్లానింగ్' లక్ష్యాన్ని వివరిస్తూ అందరికీ జీవిత ప్రమాణం సమానమైనదే ఏర్పరచుటయే అన్నారు. అన్నల్లాలకోసూ, భావాల్లోనూ లోపం ఎన్నటూ వుండదు. కాని సరియైన సమయంలో సత్రపనైన మార్గాల్లో పథకాలను అమలు జరుపుటలోనే అసలు సమస్య వుంది.

భారతదేశం ముఖ్యంగా వ్యవసాయదేశం అన్న విషయాన్ని పథకరచయితలు విస్మరింపరాదు. భారతదేశ ఆర్థికవికాసం సరిగ్గా ఉండాలంటే - భారత గ్రామాలు అభివృద్ధిచెందాలి. అగర్వాలాగారు రచించిన 'గాంధీ ప్రణాళిక'లో సూచించినట్లు 'వైయక్తిక ఆర్థికస్థితి' చక్కబడితేనే భారతదేశం ఆర్థికస్థితి చక్కబడుతుంది. ఎనుక పథక నిర్మాతలు భారత వైయక్తిక అభివృద్ధిచూస్తారు. గ్రామాంతర గ్రామ అభివృద్ధి మరచిపోయినట్లు కనుపడుతుంది. ఆ నాడు చిందినదుస్థా పుంటుంది. జనాభా పెరిగిపోతున్నదనే భయమూ అవసరంలేదు.

మదరాసులో పాలకొరత

మేయరుసభలో చర్చలు

అనవసరమగు పాలవాడుక నిషేధం

మదరాసు, జనవరి 9: కాఫీ టీలందు కలిపి వాడుకచేయుట తప్ప, యితర విధముల అనవసరంగా పాలు వాడుకచేయుటను డిఫెన్స్ రూల్సు ప్రకారం నిషేధింపప్రభుత్వం వారు ఆలోచించుచున్నారని కో ఆపరేటివ్ రిజిస్ట్రారుగారు, సివిలు సప్లయిసు కమిషనరు స్టాటుబ్రవుగారు, నిన్న మేయరు యేర్పాటుచేసిన సభలో తెలిపిరి. నగరంలో పాలలేమిని గూర్చి చర్చింప మేయరు యేర్పాటుచేసిన ఈసభకు ప్రభుత్వోద్యోగులు, తదితర పెద్దలు పలువురు వచ్చియుండిరి.

మేయరు రాధాకృష్ణ పిళ్ళైగారు ముందుగ ఉపన్యసించుచు, పాలు ప్రతివారి ఆహారమునందగు విధిగా ఉండవలసిన వస్తువుగాని అనవసరమయిన భోగంగా నెంచరాదనిరి. నగరంలో దినమునకు 40,000 పళ్ల పాలు అవసరమయి యుండునని, 25,000 ప. మాత్రం తయారగుచున్నదనియు తెలిపిరి. సుమారు 6500 ఆవులు 8000 గేదెలు గలవు. వాటికి తిండి సరిగా లేక యివ్వవలసినన్ని పాలు యిచ్చుటలేదు సాధారణప్రజలకు పాలుదొరకుట దుర్లభమగుచున్నది. పసపులకు మేత బయటనుండి రాలేదు. పచ్చిక బయళ్లు లేవు. పశువుల సంఖ్యగూడ తక్కువయినది. మాంసంకొరకు వధించుటకూడ ఎక్కువయినది. కనుక పాలవ్యాపారంలో లాభం లేక గొల్లవారు పశువులను ఎక్కువ ధరకమ్ముకొంటున్నారు. ప్రభుత్వంవారు ఈ పరిస్థితిని తొలగించుటకు కార్పొరేషనువారికి తోడ్పడవలెను. మైసూరు వైపునుండి, సింధుఖండి పశువులను దిగుమతి చేయాలి గడ్డి, తెలకపిండి మున్నగు పశువుల మేతల రవాణానిషేధములు తొలగించాలి, పైన్యంకొరకు పశువధ తగ్గించాలి. అని మేయరుగారు సూచించిరి. కార్పొరేషనువారు తమ ఆస్పత్రులకు వైద్యచికిత్సాలయములకు పాల సప్లయి కొరకు చేసుకున్న ఏర్పాట్లకు గవ్యశాలను స్థాపింపవలసిరని తెలిపిరి. ప్రభుత్వంవారు గ్రేయిను పర్చేసింగు ఆఫీసరువలె ముందు పశువుల సప్లయిచేయించు ఉద్యోగిని నియమించాలి. బొంబాయిలోవలె ఏ సంఘాలలోపు పిల్లలకు బాలింతలకు పాల సప్లయి పూచీ ప్రభుత్వంవారే వహించాలని సూచించిరి. ప్రభుత్వంవారు ఖర్చులు భరించినచో కార్పొరేషనువారు ఆట్టి స్కీమును నిర్వహింపగలరనిరి.

సత్యనాధనుగారు

కో-ఆపరేటివు రిజిస్ట్రారు సత్యనాధనుగారు, పాలలేమినిగూర్చి విచారించిన ప్రత్యేకోద్యోగి సిఫారసులను అమలు జరుపుటకు ప్రభుత్వంవారు ప్రయత్నించుచున్నారని తెలిపిరి. పశువులకు తగిన ఆహారముండినచో ఇప్పటికన్న 50% వంతు ఎక్కువ పాలివ్వగలవు. అందుకని, తెలకపిండి విశాఖ, గోదావరి, తిరుచునాపల్లి నీలంబిల్లాలకుండి తెప్పించుటకు రివెన్యూ బోర్డువారు ప్రయత్నించుచున్నారు. వాటి గోమార మదరాసు కలక్టరు నిర్ణయించును. నెలకు 500 టన్నుల గోధుమ తవుడు, 5000 ట. ధాన్యం తవుడు బెజవాడ, తాడేపల్లి గూడెములనుండి తెప్పించి ట్రిప్లికేనుస్టోరు, మార్కెటింగు సొసైటీలద్వారాను కొందరు వర్తకుల ద్వారాను సరసమగు ధరలకు విక్రయింప ఏర్పాటులు చేయుచున్నారు.

పశువుల దిగుమతి సింధురాష్ట్రంనుండి 500 తెప్పించుదురు. అందు 200 సైన్యం కొరకు పోనూరుపంపి మిగిలిన 300 మదరాసు నగరానికి సప్లయి చేయబడును. నగరం చుట్టుపట్ల 50 సహకార సంఘములు స్థాపించి పాలసప్లయి చేయించుటను గూర్చి ప్రభుత్వం వారు ఆలోచించుచున్నారు. ఇవ్వరలో ఉత్తరువులు రావచ్చును.

పైవేటు గవ్యశాలలకు ప్రభుత్వంవారు సహాయం చేయుటనుగూర్చి బొంబాయి ఆలోచింపబడుచున్నది. పదిపసువులు గలవానికి సహాయమునకు రూ 4 చొ॥న ధనసహాయం (రూ 100 మించరుగా) చేయాలని రాష్ట్రీయ లివ్‌స్టాకు బోర్డుసభికులు సూచింపబడినది. చేరువగ్రామాల బంజరులు పశువుల మేతకై గడ్డి పెంచుటకు పన్ను లేకుండా యిచ్చుటనుగూర్చి ఆలోచింపబడుచున్నది. రూ 200 చంగల్పట్టులో పశుగ్రాసముల విత్తనాలు ఉచితంగా రయితులకు పంచుటకు ఒసంగబడెను.

మదరాసునగరంలో పట్టిపోయిన పశువులను చెంగల్పట్టుజిల్లా అడవులకు పంపే ఏర్పాటుచేయబడెను. నగరంలో పాలు పాలుగా త్రాగుట, కాఫీ టీలలో కలుపుట తప్ప, కోవాలు, ఐసుక్రీములు, కేకులు, మిఠాయిలలో కలుపుటను నిషేధించుటనుగూర్చి ప్రభుత్వంవారు ఆలోచిస్తున్నారు. ఆహారంగా కాక యితరవిధముల పాలుపయోగించుట యిదివరకే నిషేధింపబడినది. బిడ్డలకు పాలసప్లయి స్కీము ఆలోచనయందున్నది. అని రిజిస్ట్రారుగారు తెలిపిరి.

పశుమేతసహకారసంఘాలు

స్టాటుబ్రవునుగారు ప్రత్యేకోద్యోగి సూచనప్రకారం నగరంలో 6, బయటి గ్రామాలలో 30 పశుమేత సప్లయి సహకార సంఘాలు స్థాపించుటకు గూర్చి ఆలోచన జరుగుచున్నదనియు, చిత్కేమూటి బుత్తిరాష్ట్రాలకుండి గూడ తెలకపిండి, తవుడు యిప్పించవచ్చే అవకాశం లేదనియు, సైజాంగా ద్యాంకండి తెప్పించి ఇండియాప్రభుత్వంవారిని కోరాలనియు తెలిపిరి. వేసవిన కిట్టు పదుమేతగా ఉపయోగించే ఆలవాటు యెక్కువచేయాలి. చంగల్పట్టుకండి గడ్డి తెప్పించే ఏర్పాటులు కట్టుకుగాను చేయుచున్నారనిరి.

కార్పొరేషను కమిషనరు షిహాయిగారు అదివరకు మూడు పశ్లయిచ్చే పసువు యిపుడు ఒకపడే పాలు యిస్తున్నదనియు, పసుమేతను యుద్ధానికి పూర్వం ఫరలకు ప్రభుత్వంవారు సప్లయి చేయాలనియు, నగరంచుట్టుపల ధనికులు కొందరు గవ్యశాలలను స్థాపించాలనియు, వాటికి ప్రభుత్వంవారు సహాయం ఉండాలనియు, పాలలో నీళ్ళుకలిపేవారి కేసు పెట్టిన ప్రయోజనం లేదనియు, నగరంలోకి ఆవులకన్న గేదెలను ఎక్కువ తెప్పించాలనియు, సూచించిరి.

పశువైద్యశాఖ డైరెక్టరు హాల్లీగారు, యుద్ధానికి పూర్వం కన్న యిపుడు నగరంలో ఎక్కువ పాలు సప్లయి అవుచున్నవి, తగ్గలేదు. కాఫీహోటల్సు యెక్కువయినందున, గిరాకీ యెక్కువయి పాలు చాలకున్నవనియు చెప్పిరి. ఎక్కువ పసపులను తెప్పించి, వాటికి మంచి ఆహారం యిచ్చినచో కొరత తీరునని చెప్పిరి.

వి. చక్రయ్యచెట్టి, సి. ఎన్. ముత్తురంగ ముదల్యారు, సామి. వెంకటాచలం చెట్టి, కె. సంబంధస్వామినాయుడుగార్లు కొందరు ఉపన్యసించిన పిమ్మట యీ విషయ తీర్మానములు సభలో అంగీకరించబడెను.

తీర్మానాలు

"మదరాసు నగరంలో పాల కొరత వలన ఆరోగ్యభంగం కలుగును పసుమేత చాలక, రవాణా సౌకర్యములు ప్రభుత్వంవారు అరికట్టుటచేతను యీ స్థితి సంభవించింది. గనుక ప్రభుత్వంవారు వెంటనే యీ దిగువరీతి నిబంధనలు అమలుజరపవలెను.

"పసుమేతను ప్రభుత్వంవారే తెప్పించి ట్రిప్లికేనుస్టోరుద్వారా రేషనుచేసి, వాటి పడి 0-12-0 లకు మించకుండా లభించేటట్లు చేయవలెను. నగరంలో పసువులకు జాబ్యాలు రాకుండా పటుర్నరీ శాఖవారు శ్రద్ధవహించి, ఆవులతోపాటు గేదెలకు గూడ వట్టిపోయినపుడు సంరక్షించాలి."

"ప్రయివేటు గవ్యశాలలను స్థాపించువారికి మంచిధరలకు పసువులను సప్లయిచేసే తోడ్పడవలెను.

"నగరంలో అందరికీ కావలసినపాలన్నియు సేకరించి సప్లయిచేయించేస్కీము మునిసిపలు కార్పొరేషను కమిషనరు తయారుచేయవలెను. "కార్పొరేషనువారు తమ ఆస్పత్రులకు స్వయత సప్లయికి గాను ఒకగవ్యశాలను స్థాపించవలెను."

ఈ తీర్మానాలు అమలుజరుపుటకు ఒక స్థాయిసంఘము నియమించబడెను.

ఆంధ్ర కాంగ్రెసు అసెంబ్లీ సమావేశము

వాయిదా వేయవలెను

మద్రాసు, జనవరి 9: మెసలికంటి తిరుమలరావుగారిట్లు వ్రాయుచున్నారు: ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు అసెంబ్లీసమావేశము జనవరి 19 వ తేదీన యేలూరులో జరగనున్నట్లు పత్రికలలో ప్రకటింపబడినది. స్టేటుకాంగ్రెసు యెన్నిక జరుగు సమయములలో యీ సమావేశము జరిగినచో యెన్నిక కార్యక్రమమునకు అటంకము కలుగనున్నదనియు, ఆయాజిల్లాల నాయకులను యెన్నికకుగ్యలో జిల్లాలకు దూరముగా పోవునట్లు చేయుట సమంజసము కాదనియు, అసెంబ్లీసమావేశము జనవరినెలాఖరునకు వాయిదా వేయవలసినదనియు కన్వీనరు కట్టా రు సుబ్బారావుగారికి వ్రాసినారు టిని. యీ సలహా తేదీని కాళ్ళీశ్వరరావుగారితో యీ సంగతి తెలుపగా అమోదించి వాయిదా వేయుటకు అంగీకరించి అట్లు సుబ్బారావుగారి పేర వ్రాసెదనని చెప్పినారు.

యీ సభను జరపవలసిన ఆహ్వాన సంఘమువారు, యేలూరు మిత్రులతోడా సభను వాయిదా వేయుట అవసరమనియు, అట్లుకోరుచు సుబ్బారావుగారికి తంతి నిచ్చెదమని చెప్పినారు.

ఆవిని పసుగునోటబట్ట నిర్భాగ్యులు

కాళ్ళాల్, జనవరి 7: అమీన్ గండ్ లో మొన్న 2 వ తేదీ ఒకదురంతం జరిగింది ముగ్గురు మనుష్యులు తమ ఇంట్లో ఒక్కరుగక నిద్రపోతున్నారు. ఎవ్వరో దొంగలు అ పరిచయంలేని అడవి నుంచి ఒక ఏనుగుపిల్ల ను తీసుకొని తొండం తో చుట్టుచుట్టి తీసుకుపోయి, చంపివేసిండ.

దుముమా ప్రాజెక్టుల సంప్రదింపులు

1 వ పేజీ తరువాయి

ఈయగారు" అని వ్రాసిన పత్రికాలు ఉన్నవి. ఈ వాక్యాలనే తేలుపేస్తూ ఈ రేగింపు, సమావేశము జరుగుతూవున్న ప్రభుత్వభవనము దగ్గరకు వచ్చింది. ఆ సమయానికే సమావేశము సంభాషణలు అయిపోయినవో ఏమో ప్రభుత్వభవనములోనుంచి సర్ అర్థిక్, సర్ హెన్రి హోవార్డు యింకా కొందరూ కార్లలో బయలుదేరి ప్రభుత్వభవనములో నుంచి బయటికి వచ్చినారు. కారు తెరుకున్నా ఊరేగింపులోనుంచి తోపచేసుకొని వెళ్లిపోయినవి. ఊరేగింపు టపుడు హోలుదగ్గర ఆగిపోయింది.

అక్కడ బహిరంగసభ జరిగింది. ఓడ్రులు అశయాలను గురించి ఉపన్యాసాలు సాగినవి. ఒక ఉపన్యాసకుడు జాతి ద్వేషాన్ని గురించి ప్రసంగించి విశాలాంధ్ర వాణీపత్రికలో దుమ్ముమా ప్రాజెక్టును గురించి వ్రాసినదాన్ని తీవ్రముగా ఖండించినాడు. గంజాముజిల్లానుంచి వచ్చినవారు ఒక ఉపన్యాసకుడు ఆంధ్రులను దూషించలేదనిరి. లేదు అనిన్నీ ఈ విషయములో ఆంధ్రులను సంప్రదించకపోవడము కారణము అనిన్నీ చెప్పినాడు.

విద్యావంతులు ప్రతినిధులురుగారు

(స్వకీయవిలేఖరి)

బరంపురం, జనవరి 7: మాచ్ ఖండ ప్రాజక్టుపై గూర్చిన ప్రభుత్వ ప్రతినిధుల సభకై మదరాసు అడ్వొకేటు ఆప్టిసుగారు, హోవర్డుగారు నేడు యీపూరు మీదుగా పోయిరి. ఇచట నల్లజండాల ప్రదర్శన మేమి జరగలేదు గతవారం యిచట జరిగిన ఉత్కళ యూనియను సభయందు, నల్లజండాల ప్రదర్శనం చేయాలను సూచన రాగా, సభ కార్యదర్శి యగు హెచ్. మహాపాత్రోగారు తీవ్రప్రతికూలత జూపి, తాను రాజీనామా నిత్తునని చెప్పగ, సూచన వదలుకొనబడెను.

ఉత్కళమునందు విద్యావంతులు లు పెద్దలందరు మాచ్ ఖండు ప్రాజక్టు మదరాసు ప్రభుత్వంతో కలసి చెరసగు పనుకునే ఏర్పాటుతో అమలు జరుపుటకు అనుకూలంగానే యున్నట్లు తెలియుచున్నది. అట్లా చేయదలచితి మరియే బరిస్సా అడ్వయిజరు గోఖలే గారు నవతేదీన యుద్ధానంతర పునరుద్ధరణ సంఘ సభయందు నుడివిరి.

ఫలితం త్వరగ ప్రకటించాలి

కటకం, జనవరి 7: ఉత్కళ యూనియను సభ స్థాయిసంఘం ప్రత్యేక సమావేశము నేడు సాయంకాలం డివాకర పట్నాయకు ఎం. ఎల్. ఎ. గారి అధ్యక్షతను యిచట సమావేశమయి దుమ్ముమా ప్రాజక్టుగూర్చి మదరాసునుండి వచ్చిన వార్తల ననుసరించి దీర్ఘంగా చర్చించి, ఒరిస్సా ప్రభుత్వంవారు "యూనియను క్లిప్ ఎరుగోక్కవాలని కోరుచు తీర్మానించిరి. కటకం లో జరుగు ప్రభుత్వ ప్రతినిధుల సభా ఫలితమును 10 తేదీ నాడే ప్రకటించాలనియు, యూనియను సభా అభిప్రాయం తెలుసుకొంటి గౌర్తి నిర్ణయం చేయవలదనియు ప్రభుత్వంవారిని కోరుచు తీర్మానించిరి. ఈరెండు యుద్ధకర జాతీయ వాంఛను సాధింప తీవ్ర ప్రచారం చేయు కార్యకర్తలవారిని కోరిరి.

బహిరంగ సభలోనూడ యిట్టి తీర్మానాలు గానించబడినవి. ఆ. ప్రె.

పనిషిక్ సభ

1 వ పేజీ తరువాయి

టుందని బ్రిటిషుప్రతినిధి అన్నాడు. మరీ భారతీయ పరిహారం ఇమ్మనరాదు. జపానుకు స్వదేశస్థితి నిలుపుకొనే అవకాశం కలిగించి బ్రిటనుతో పోటీ ఏర్పడినా సరే చౌకబారుసరుకులు తయారుచేసి ఎగుమతి చెయ్యనివ్వాలని ఇతడు చె

నోటీసులు

చిత్తూరు డి॥ ము॥ కోర్టులో
O. S. No 107 of 1914.

వాది:—ఆనటి, నంగను నాయుడు.

ప్రతివాగులు:—కార్లాల, పండు నాయుడు, హనుమంతనాయుడు, వెంకటపతి నాయుడు, గంగినాయుడు, (2-4-5-6.)

పై వాది అడుమానం పైకము రు॥ లు 996-3-2 ను, రాబట్టుటకై మీపై తెచ్చిన దావా 3 2-45 తేదీకి మీరు హాజరగుటకు గాను వాయిదా వేయబడియున్నది.

చిత్తూరు, 7-1-45. } కె.ఎం. రంగాచార్యార్, వాదివకీలు.

చిత్తూరు డి॥ ము॥ కోర్టులో
E. P. No. 368/44. O S. 62/1943.

మనువుదార్లు:— గొప్పా చిన్నప్పరెడ్డి వగైరాలు.

కౌంటరు మనువుదార్లు:— మొగరాల కృష్ణారెడ్డి, కుర్లప్పరెడ్డి.

మరణించిన చొప్పా పంగల్ రెడ్డికి పై మనువుదార్లను వారసులుగా చేర్చి, కోర్టు ఖర్చులను రాబట్టుటకై వేసి యుండు మనువు 22-1-45 తేదీకి వాయిదా వేయబడియున్నది.

చిత్తూరు, 7-1-45. } కె.ఎం. రంగాచార్యార్, మనువుదార్ల వకీలు.

ప్రకటన

సరసాపురం సబ్‌కోర్టు నేటు జడ్జి కోర్టు
O S 71/44 I. A 943/44.

పిటిషనరు, వాది:—వంగల బుచ్చిఅయ్య వార్లు.

Vs

రెస్పాండెంట్లు, ప్రతివాదులు:—1. చి. గళ్ళ రామమూర్తి, 2. యీ పరదేశరాజు, 3. యీ బాలకృష్ణమూర్తి, మైనర్ గా తండ్రి 1 ప్రతివాది. 4. కస్తూరి రంగమ్మ, 5. గన్నమనీడి వెంకట్రామ కృష్ణప్పోదరి మైనర్ గా॥ పినతండ్రి గన్నమనీడి లక్ష్మయ్య, 6. యీ సర్వాణి, 7. యీ లక్ష్మయ్య, 8. చెంగల్వల సత్యనారాయణ, రాయకుగురు కో ఆపరేటివు సొసైటీ ప్రసిడెంటు

రాయకుదురు కో ఆపరేటివు సొసైటీ క్లెయిం నెం 2620/31 రూలో జరిగిన వేలం దగాగాను, లాలోచీగాను జరిగిన దనిన్నీ 5 ప్రతివాది తండ్రిపేర 1 to 3 ప్రతివారులకు బినామీగాను సదరు వేలం కొట్టివేయబడ్డదనిన్నీ డిక్రీలు చేయించుటకున్నూ సదరు రాయకుగురు కో ఆపరేటివు సొసైటీ క్లెయిం నెం 2620/31 రూలో ది 10-10-1938 తేదీని జరిగిన వేలం వాదినిగాని 1 లగాయితు 3 ప్రతివారులు యితర క్రెడిటర్లుగాని వైదుకుచేయదని డిక్రీలు చేయించుకున్నూ వాది సరసాపురం సబు కోర్టులో పై నెంబరున దావా దాఖలుచేశి సదరు నెంబరు దావా గ్రంథం వాది తనతరపున యున్నూ, 1 లగాయితు 3 ప్రతివారులు యితర క్రెడిటర్లు అందరి తరపు యున్నూ జరిగించుటకు పర్మిషన్ యిప్పించవలసి కోరుచూ శి. ప్రో. కో ఆర్డరు 1 రూలు 8 ప్రకారం I. A. 943/44 రున పిటిషన్ దాఖలు చేయగా రెస్పాండెంట్లు (ప్రతివారులు) కు నోటీసు నిమిత్తం 23-1-45 తేదీకి వాయిదా వేయబడినది. అందుకు ఏవైనా ఆక్షేపణలున్నను కోర్టువారి యెదుట వాయిదా తేదీని 11 గంటలకు వకీలుగాగ్నూ ద్వారాగా గాని స్వయముగాగాని హాజరయి తెలియపర్చుకోవలెనని యీరూపముగా ప్రచురించడమైనది.

ఇట్లు
చావలి యజ్ఞేశ్వర రామయాజులు,
వాది అడ్వకేటు.

మకాం నరసాపురం, 5-1 45.

బెంగాల్ నాగపూర్ రైల్వే

సింహాచలములో మాఘమేళకు రైలుద్వారా ప్రయాణ నిషేధము

భారతదేశరక్షణ చట్టము క్రింద మద్రాసు గవర్నమెంటువారు జారీ చేసిన పుత్రరువు మేరకు సింహాచలములో మాఘ మేళకు పోవుచున్నట్లు తలంపబడిన యే ప్రయాణీకునికి గూడ 20-1-45 మొదలు 28-1 45 వరకు (రెండు రోజులు సహా) 3-2-45 మొదలు 11-2-45 వరకు (రెండు రోజులు సహా) రైల్వేవారు టిక్కెట్లు యివ్వగూ.

ఈ నిబంధన బి. ఎన్. రైల్వే తాలూకు కెందుర్తి, విశాఖపట్టణం కొత్త (రెండు స్టేషనులు సహా) మధ్య యే స్టేషనులకైనను ప్రయాణము చేయదలంచినవారికి వర్తించును

కమర్షియల్ ట్రాఫిక్ మేనేజరు.

ఆయుర్వేద ఔషధములు

శాస్త్రోక్తమైనవి దొరుకు సంస్థ.
చరకాశ్రమము
92, పట్నంబజారు : : గుంటూరు.

బ్రాంచీలు (1) నరసరావుపేట
(2) కేదరవాకమేక, రాజమండ్రి
(3) పోస్టుబాక్సు ఖమ్మం, సూర్యాపేట
(4) వరంగల్ (5) కరీంనగరం

భార్యకు స్వాధీనపరచమని భర్త పెటిషను

కర్నూలుకోర్టుతీర్పు

కర్నూలు, జనవరి 7 కర్నూలు అడిషనల్ ఫస్టుక్లాసు మేజిస్ట్రేటుగారైన శ్రీ పి. ఆర్. ఆరావసుబ్రహ్మణ్యంగారి యెదుట కర్నూలు పట్టణ పోలీసువారు గంగమ్మ అను (23 సంవత్సరముల వయస్సు) శ్రీమతి భర్త పిర్యాదుపై సి. ఆర్. పి. సి. 100 సెక్షన్ క్రింది మున్నగు నేరాలకు పరచితి.

కర్నూలు తాలూకా కొండపల్లి అను గ్రామవాసియగు సరప్ప అను భర్తపై మేజిస్ట్రేటు దగ్గర ఒక పిర్యాదును దాఖలు చేయుచు తన భార్యయైన గంగమ్మ డిశంబరు నెల 13 వ తారీఖున తమ్ము వదలిపెట్టి 68 తులాలు బంగారు రూ 300/- రూపాయలు నగదు తీసుకొని పోయినదనియు, యిరువురు కూతుళ్లలో హాజరు పరచి తనకు కలిగినవారనియు, ఆమె కర్నూలులో నుండు హంపయ్య అతని సోదరుల స్వాధీనములో నున్నదని తనకు అనుమానమున్నదనియు, నాకే మాయోపాయాలు పన్ని ఆమెను తీసుకొనిపోయి వారియింటిలో నిర్బంధించియున్నారనియు పేరు ఆమె దగ్గరనున్న బంగారు, రూపాయలను తీసుకొని ఆమెకు అపాయము కలిగించుదురని తనకు భయమున్నదిగాన ఆమెను జతికి కోర్టులో హాజరుపెట్టవలసినదని తెలుపుకొనెను.

మేజిస్ట్రేటు యిచ్చిన సర్చి వారంటుపై స్థానిక పోలీసువారు ఆమె ఉనికి కనిపెట్టి యీనెల 4 వ తేదీ మేజిస్ట్రేటు ముందర హాజరు చేసిరి.

మేజిస్ట్రేటుకోర్టులో యిచ్చిన స్టేటుమెంటు ప్రకారము (గంగమ్మ) తనకు నరసప్పతో వివాహము 12 సంవత్సరముల క్రింద జరిగిన మాట నిజమేనని యును, అనివల్ల తనకు ఇద్దరు కూతుళ్లు కలిగినవనియు, అంగీకరించి అతను తన్ను హింసించుచున్నందువల్ల వదలిపెట్టి నెలరోజుల క్రిందట వచ్చివేసినానని తెలిపి తిరిగి అతనితో సంబంధము లేదని తెలిపెను.

మేజిస్ట్రేటు అటుపిమ్మట ఉత్తరవు యిచ్చుచు ఆమె వయస్సు మీరినది కాబట్టి భర్తతో నివసించుటకు ఆమె నిరాకరించినందువల్ల ఆమెను తాను బలవంతముగా నుండునట్లు చేయలేనని తెలిపి ఆమెను వదలిపెట్టవలసినదని ఉత్తరువు చేసెను.

చింతలపూడి ఫిర్కా రైతు మహాసభ

చింతలపూడి, జనవరి 5: ఈ ఫిర్కా రైతు మహాసభ మల్లాయపాలెం లో కొనూరి సత్యనారాయణరెడ్డిగారి అధ్యక్షతన జరిగినది. గౌరవార్థి సత్యనారాయణగారు ప్రారంభోపన్యాసము చెప్పిరి. యుద్ధ పరిస్థితులను గురించి రంభా వకటప్పయ్యగారు మాట్లాడిరి. తర్వాత కోయవేషములు, బుర్రకథ మొదలైనవి జరిగినవి. చుట్టుపట్ల గ్రామాలనుండి 700 మంది స్త్రీపురుషులు వచ్చిరి.

తీర్మానము

ఈ ఫిర్కాలో ఇంతవరకు కౌలువసూళ్లు ప్రభుత్వమువారు నెంబరే త్రవ్వినవి లభించని, ధాన్యం కుప్పకి రు. 11-0-0 లు పుట్టవద్దారు, పేరు పెరగ పుట్టికి రు. 50 0-0 ఇంటి పట్టులు ఇవ్వాలనవద్దన్నీ, పరుపులు ఫ్యాక్టరీ బెజవాడలో పెట్టరాదనీ, ఈ నాలుగు సవరణలు పెట్టి సదరు తీర్మానములు పంపించవలసినదని ఈ సభలో తీర్మానించారు.

హిందూపురములో వ్లేగు నివారణ కార్యము

హిందూపురం, జనవరి 7: 1944 సంవత్సరములో 135 కుటుంబాలవారికి ఇక్కడి రిలీఫ్ కమిటీవారు దినపట్టీలు ఇస్తూ ఉండిరి. ఇపుడు మరి 15 కుటుంబాలకు ఇస్తున్నారు. 148 మంది రోగులకు కమిటీ డాక్టరుగారు చికిత్స చేసిరి. వచ్చిన వ్యాధులలో బాధపడుతున్న 221 మందికి చికిత్స చేయగా చాలమందికి నయమై కూలికి పోవుచున్నారు. ధన సహాయము నకై విజ్ఞాపన చేయగా రు 833-12-0 వసూలయ్యెను. చీరలు దుప్పట్లు అంగీలకు 1500 రూపాయలైనను కావలెనని విజ్ఞాపన చేస్తున్నారు. ఇంతవరకు ఉచితముగా వైద్యం చేసిన డా॥ సుందరంగారును, ఇప్పటివారిస్థానే ఉచిత వైద్యం చేస్తున్న జనాబ్ మహమ్మదాలీ బరూదూగారికిని రిలీఫ్ కమిటీవారు కృతజ్ఞతలు తెలుపుచుంటున్నారు.

హిందూపురం చుట్టుపక్కల పల్లెలలో ప్లేగు తీవ్రంగా వ్యాపించినందున తగుసహాయము జరగవలెనని కోరుచున్నారు.

ఇంతవరకు ఈ కమిటీవారు రు 2087-12-0 లు ఖర్చు పెట్టినారు.

పైన పేర్కొన్నగా అనిపోవుపరిస్థితి విద్యుద్దీపములు రాత్రి అంతయు వెలిగించవలసి వచ్చినదని కలెక్టరుగారిని కోరిరి.

గుంటూరుకు సిగరటు ఫ్యాక్టరి

పొగాకుపండించారులసభ

గుంటూరు, జనవరి 7: నిన్న సాయంకాలము గుంటూరు పొగాకు మార్కెటు కమిటి భవనములో గుంటూరు జిల్లా పొగాకు రైతుల వ్యాపారుల మహాసభ శ్రీయుత కె. శంకరయ్యగారి అధ్యక్షతన క్రింద జరుపబడెను. శ్రీయుత వంగూరి ప్రసాదరావుగారు సభాప్రారంభము జరిపారు.

శ్రీ శంకరయ్యగారు తమ అధ్యక్షోపన్యాసములో రైతులకు వర్తకులు సక్రమమైన ధరలకు పొగాకును కొని రైతులను కాపాడవలెనని కోరుచు, అవసరమునుబట్టి ఆయా గ్రేడు (తరగతుల) పొగాకు తయారు చేయవలెనని కోరారు. పొగాకును తరగతులవారి పండించు విషయములో కాని, నవీన పద్ధతులను ఆచరించు విషయములో కాని, ప్రభుత్వముమీద ఎక్కువ బాధ్యత వున్నదని రి. రైతులను విజ్ఞానవంతులను చేయుట ప్రభుత్వపు కనీస ధర్మమని నొప్పారు. రైతులుకాని, వ్యాపారస్థులు కాని, పొగాకు ఎలుమతి చేయునప్పుడు, నాణ్యమైన సరకులను పంపి, పొగాకు క్యూరు మార్కెట్టయ్యరు పేరు ప్రతిష్ఠలను సంపాదించవలెనని కోరారు.

డబ్బు విడివిగానున్న ఈ రోజులలో రైతులు వర్తకులు చేరి, సిగరెటు తయారు చేయు పరిశ్రమను గుంటూరులో స్థాపించవలెనని ఇప్పటినుండే దీనికి కావలసిన విధానము తయారుచేయవలెనని.

శ్రీయుత వావిలాల గోపాలకృష్ణయ్య శ్రీయుతులు కే. వీరనాగయ్య కే. కోటయ్యగార్లు రైతుల తరఫున మాట్లాడుచు, పొగాకుమార్కెటు సంఘమునకు తగిన ప్రోత్సాహమిచ్చి తమపనులను సక్రమముగా నెరవేర్చుకొనవచ్చునని చెప్పారు.

తేనేటి విందు అనంతరము సభ సమాప్తి నొందెను.

నిన్నమధ్యాహ్నము పొగాకు సమాచార కేంద్ర ప్రారంభోత్సవము బి. ఐ. టి. సి. రెసిడెంటు మ్యానేజరు శ్రీ డి ఎన్. మూర్తిగారు జరిపారు. నూపరేటు భవన ప్రవేశము డిప్యూటి వ్యవసాయశాఖ డైరెక్టరు శ్రీ సీతారాము పాత్రుడుగారు జరిపారు. (స్వ వి.)

ఏలూరులో దంటుతడుపు నీరు

ఇంజనీరు అభిప్రాయం

ఏలూరు, జనవరి 5: ఏలూరుతాలూకాలో కిందటి సంవత్సరం దంటు చీరుకు ఇరిగేషన్ అధికారులు నీళ్లు ఇవ్వలేదు. అందువల్ల పంటనష్టము అయింది. కిందటి మాసము ఇరిగేషన్ కాన్ఫరెన్సులో దంటు తడుపునీరు ఇవ్వవలసిందని విన్నవించడము అయింది. అందుకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగారు అప్పుడు అనుమతించినారు. వారు ఆ అభిప్రాయాన్ని మార్చుకొని ఈ సంవత్సరము దంటుతడుపుకు నీళ్లు ఇవ్వకూడదని తెలియజేయగా జిల్లాకలెక్టరుగారు ఆదేశముగా ఉత్తరువులు చేసినారు. ఈ విషయమై కలెక్టరుగారితో ఏలూరు తాలూకా రైతుసంఘ కార్యదర్శి మంగళంపల్లి చంద్రశేఖరంగారు మాట్లాడినారు. ఇందువల్ల పంటకు నష్టము వస్తుందని అనీ, యీ ఉత్తరువులను రద్దుచేయించవలసిందనీ విన్నవించినారు. ఇంజనీరుగారు ఒప్పుకొట్టయితే ఉత్తరువులు రద్దుచేయడానికి వీలు అవుతుందని కలెక్టరుగారు సమాధానము చెప్పినారు. ఈ విషయము చంద్రశేఖరంగారు ఇంజనీరుగారితో చెప్పినారు. యింకా రెండు ఏడ్లు ఈ రీతిగానే దంటుతడుపుకు నీళ్లు ఇవ్వకపోయేట్లయితే ధాన్యములు సాగుచేయవలసిన అవసరమే ఉండదు అని కూడా వివరించినారు.

ఇంజనీరుగారు సావధానముగా విని దంటుతడుపుకు జిల్లాఅంతటా నీళ్లు యివ్వవలసిన అవసరము లేదు అనీ ఏలూరుతాలూకాలో దంటుతడుపుకు అవసరమయిన భూములకు ప్రత్యేకముగా అనుమతి ఇస్తాము అనీ నీరు కావలసిన ఆసామీలు ఇంజనీరుగారికి తెలియపర్చుకోవలసినది అనీ చెప్పినారు. కాబట్టి ఏలూరుల కింద దంటుతడుపుకు నీరు కావలసిందిన్నీ ఏలూరు తాలూకా రైతుసంఘమువారికి గానీ ఇంజనీర్లకుగాని రైతులు తెలియచేసుకోవలెను.

కృష్ణా ఆంధ్ర మహాజనసభ

పశ్చిమ కృష్ణాజిల్లా ఆంధ్ర మహాజన సభ ద్వితీయసమావేశము ఈ నెల 10 వ తేదీ బుధవారంనాడు నూజివీడులో జరుగును.

ద్రోణంరాజు రామచంద్రరావు,
ప్రధాన కార్యదర్శి.

బెజవాడ

జనవరి 5: మంత్రి రెడ్డిగారి వర్కుషాపులో మేనేజరుగావున్న ఆకుండి రామలింగగారు (సుమారు 60 సం॥ వయస్సు) జనవరి 5 ఉదయము 8 గం. చనిపోయారు. రెడ్డిగారి వర్కుషాపు, లక్కిన వ్యాపార సంస్థలన్నియు మూయబడెను.

ఉ. విశాఖకు బియ్యం కోటా హెచ్చుకావలెను

విశాఖజిల్లా సివిల్సు రిలీఫ్ కమిటీ వారి విజ్ఞప్తి

విశాఖపట్నం, జనవరి 8: విశాఖజిల్లా సివిల్సు రిలీఫ్ కమిటీవారి విజ్ఞప్తి చేయుచున్నారు. గత సంవత్సరం ఉత్తర విశాఖలో ప్రజలు అనేకమంది ఆకలిబాధ చేతను, అంటువ్యాధులచేతను ప్రాణాలు విడిచారు. ముఖ్యంగా కోస్తా ప్రాంతవాసులకిలోనను కరువు వచ్చింది.

అసలే కొరతప్రాంతం, పైగా యుద్ధం రావడంతో యితర ప్రదేశాలనుండి బియ్యం సప్లయి ఆగిపోయినది. కోస్తాగ్రామాల్లో ప్రజలు చాలవరకు బర్మాలో బంగారు పంపే డబ్బుమీద ఆధారపడేవారు కాని బర్మా పడిపోగానే కొన్ని లక్షలమంది కొండదేశులుగా కట్టుగుడ్డతో ఉత్తర విశాఖకు చేరుకున్నారు. దానితో ఆహార పరిస్థితి క్లిష్టమైనది.

1918 అక్టోబరులో బ్రహ్మాండమైన గాలివానవచ్చి అప్పటికే తిండికోసం ఆలమటించే ప్రజల జీవితాన్ని తల్లక్రిందులు చేసింది పంటలు పాడయాయి. పల్లీలకు చివరకు చేపలుకూడా దొరకడంలేదు. గ్రామాలనిండా దరిద్రం దొరకక్కపోవడంచేత దుంపలు, పేళ్ళు వెనగ, ఎన్నమాతినని ఆకు, అలము తినవలసివచ్చిన గుస్థితి పట్టింది. ఆరోగ్యం క్రమంగా క్షీణించుచు దీతి మాలి పనులుకూడా చేసుకోలేక రోజుకు రోజు పస్తుంటూ ఉండడముచేత అంటువ్యాధులు, మలేరియా, కలరా, ప్లేగు, కురుపులు మొదలైనవాటితో క్రుంగిపోయారు.

అందుకంటే ఎక్కువ బాధపడ్డది పిల్లలు. పాలకోసం, మందుకోసం ఎంతమంది పిల్లలు అల్లాడిపోయారో లెక్కలేదు. జ్వరాలతోబాటు కడుపులో బల్లలుకూడా పెరిగి యిప్పటివరకు పీకిస్తూనేవున్నాయి. తిండికోసం, మందుకోసం అనేక గ్రామాలు ఖాళీఅయినవి.

ఈవిధంగా ఉత్తర విశాఖ ప్రజలు గత సంవత్సరం కరువుబాధతోనూ, అంటువ్యాధులతోనూ నరకబాధ అనుభవించారు.

ఈ విషయంలో ప్రభుత్వం కొంత సహాయం చేయకపోలేదు. కాని కరువు క్యాంపులు తెరచి పని కల్పించడం, ఉచిత భోజనాలు నేర్పరచడం, బియ్యంకోటా హెచ్చించడం, మొదలగు కరువునివారణ ప్రయత్నాలు చేసినా ఏమీ చాలడ లేదు.

వర్షాలు లేవు

తిరిగియిప్పుడు సకాలంలో వర్షాలు లేకుండుటచే పంటలుకూడా కొంతవరకు దెబ్బలు తిన్నాయి. బియ్యంసమస్య యింకా తీవ్రంగానే వుంది. బిడ్డలు గుడ్డలు లేక చలితో గడగడవణుకుతూ బాధపడుతున్నారు.

అన్నిటికి మించి అంటురోగాలు తిరిగి చెలరేగుతున్నాయి. గజ్జికురుపులు బాగా కూడా తీవ్రంగానే వుంది. వైద్యసహాయం బొత్తిగా చాలదు.

అందువల్ల కడుపుకాటుసిని, యీ అంటువ్యాధుల్ని అరికట్టి ప్రజలను కాపాడకపోతే ఇంకొన్నాళ్లపాటు ప్రక్కనేవున్న అడవులు తాలూకాలలో వున్న ప్రజలకు కూడా బాధ కలిగించవచ్చును. కాబట్టి బియ్యంకోటా హెచ్చించాలి. తగినవైద్య సహాయం కావాలి. చేతివృత్తులు కల్పించి ప్రజల కొనుగోలు శక్తిని అభివృద్ధిచేయాలి. ఉచిత భోజనశాలలు ఎక్కువగా ఏర్పరచాలి. బట్టలకోసం తిండికోసం, మందులకోసం, ప్రజలు తపించిపోతున్నారు.

ఆంధ్రప్రజానీకమంతా ఉత్తర విశాఖ ప్రజల్ని కాపాడాలని విజ్ఞప్తిచేస్తున్నాము. మందులు, బట్టలు, డబ్బుపంపిణీ నాపాటుచేసే కార్యదర్శి, విశాఖపట్నం, సీలింగ్సు రిలీఫ్ కమిటీ, విజయనగరం అనే చిరునామానికి పంప ప్రార్థించుచున్నాము.

ఉరవకొండ సంస్కృత విద్యాలయానికి గ్రామస్థుల విరాళాలు

ఉరవకొండ, జనవరి 6: స్థానికవాల్మీకి సంస్కృత విద్యాలయం కిందటి మే ఒకటవ తారీఖున స్థాపితమైంది. శిరోమణి పరీక్ష ఇచ్చిన పండితులొకరూ, హయ్యర్ గ్రేడు శ్రేణిలోనైన ఉపాధ్యాయులిద్దరూ పనిచేస్తున్నారు. 45 మంది బాల బాలికలు విద్య నభ్యసిస్తున్నారు.

మొన్న డిసెంబరు 17 న ఈ పాఠశాల నిర్వహణానికిగాను 9 మంది సభ్యులతో పాలకవర్గం ఏర్పడింది. పాఠశాల స్థాపకులూ, ఇంతవరకూ పోషణభారం వహించినవారూ ఐన శ్రీయుతులు బి.బండెయ్య, ఓబళేనప్ప అను వాల్మీకి సోదరులు 18 యెకరాల మంచి రేగడ భూమినీ, ఒక అర ఎకరం ఎర్రభూమినీ పాఠశాలకు దానంగా ఇచ్చారు. భవన నిర్మాణానికి గాను శ్రీయుతులు కనేకల్లు మహంతు బసప్ప, రాగులపాడు పోసిన వెంకటరెడ్డిగారు చెరొక 300 రూపాయలను విరాళంగా ఇచ్చారు. శ్రీయుతులు బుక్కెట్టి హనుమన్నప్ప శ్రేష్ఠి, పాకం సుబ్బప్పగార్లు చెరొక 100 రూపాయలనూ విరాళంగా ఇచ్చారు. (స్వ. వి.)

బెజవాడలో బియ్యం సప్లయి

ప్రముఖుల ప్రకటన

బెజవాడ, జనవరి, 6: బెజవాడ పురమందున్న ప్రముఖులు ప్రజాసంస్థల కలసి బెజవాడలో రేషనింగు సరఫరా అవుతున్న బియ్యము, రేషనింగు విధానమును గురించి యీ క్రింది ప్రకటన చేయుచున్నారు. "యుద్ధ పరిస్థితులవల్ల లభ్యమైన ఆహారపదార్థములు ప్రజల కందుబాటులో నుండుటకు గోదావరి జిల్లాలో రేషనింగు పద్ధతి కట్టుబాటు కేషనింగు అమలు జరుపుచూ ప్రభుత్వము వారు ధరలను కంట్రోలు చేయవలసి వచ్చినది.

బెజవాడపట్టణములో రేషనింగు పెట్టినప్పటినుండి మంచిబియ్యము శేరు 1 కి 0-3-9 చొప్పున అమ్ముచు, రెడీగానుండు, ఒక సెలవుగా బెజవాడ రేషనింగు షాపులలో సరఫరాచేయబడే బియ్యము తినలేకపోయినందువలనే, నూటికి 40 పాళ్లు గూడ లంచటమే గాక మన్ను, రాలు ఉంటున్నవి. మిగిలిన జిల్లా క్రిస్టాల్లోపల ముఖ్యపట్టణమైన బెజవాడ పురజనులకు యిటువంటిరకము బియ్యముగా సరఫరాచేయడము చాలా శోచనీయమైన సంగతి

ఇది యిట్లా వుండగా మిల్లుయజమానులకు, రేషనుషాపుల వాళ్లకు మధ్యప్రభుత్వమువారు బోగస్పర్తులను ఏర్పరచారు. ఈ పద్ధతివల్ల 0 3-9 కమ్మేశేరు 0-3-11 లయినది. బియ్యపుబస్తాకు 1-2-0 పెరిగి ది. పాటకజనము సామాన్యముగా ఒక్కసారి డబ్బిచ్చి వారమునోళ్ల బియ్యము కొనుక్కోడాని కష్టపడుచుండగా ఈ దర పెరుగుదల మూలాన వాళ్లు కొన్ని పూటలు పస్తుపడుకుంటున్నారంటే ఆశ్చర్యము లేదు. ఈ మధ్య అధికారులు తెచ్చిపెట్టిన బోగస్ వ్యాపారస్థులవల్ల ప్రజల కేమీ లాభము లేకపోగా వ్యాపారస్థులకు సుమారు పది వేల రూపాయలు లాభము వెలకు సమకూర్చి పెడుతున్నారు. కాబట్టి యిటువంటి బియ్యమును అడించి సరఫరా చేసే మిల్లు యజమానులపైనీ అవితకటకు మంచిదని ప్రభుత్వపర్చే అధికారులపైనీ వెంటనే తగినచర్య తీసికొనవలెనని ప్రభుత్వమువారిని కోరుచున్నాము. బియ్యము మంచిరకమని సర్టిఫికేటు చేయు అధికారము బెజవాడ పట్టణ ఆరోగ్యశాఖాధికారి కివ్వవలెను. మరొక నెల పాయేవరకూ పాత బియ్యమునే బెజవాడలో ప్రజల కందుబాటులో వుండేటట్లు చేయవలెను. ఈ బోగస్వ్యాపారస్థులవల్ల ధర పెరిగినది కాబట్టి ప్రభుత్వమువారు పునరాలోచనచేసి వారిని తీసివేయవలెను."

ఇటు: శ్రీమాన్ సి. రాజగోపాలాచారిగారు (కృష్ణాజిల్లా ఆహారకమిటీ అధ్యక్షుడు) కుంచేటి సత్యనారాయణగారు (కృష్ణా కోపరేటివు స్టోర్సు కార్యదర్శి) జె. సత్యనారాయణగారు (పట్టణ ప్రేమ యూనియను కార్యదర్శి) మహబూబు ఆదామ్ సాహెబు (ముస్లిము యువజనసంఘ కార్యదర్శి) కె. శ్రీరామమూర్తిగారు (బెజవాడ పట్టణ మెడికల్ అసోసియేషను కార్యదర్శి.) పి. లక్ష్మీనారాయణగారు (బియ్యము రేషనుషాపులసంఘ ఉపాధ్యక్షుడు) గోలేటి లక్ష్మీనారాయణగారు (బెజవాడ బౌరు అసోషియేషను ప్రెసిడెంటు) టి. వెంకటసుబ్బారావు (పట్టణ ప్రజల ఆహారసంఘ కార్యదర్శి) జె. వి. రమణమూర్తి (కృష్ణాజిల్లా కమిష్టు స్ట్రగ్లు సంఘ కార్యదర్శి)

మదరాసు ధరలు

మదరాసు, జనవరి 9:

వేరుసెనగ: (531 పౌండు 1-కి ఎక్సు కోస్తా గిడ్డంగులు) క్రొత్తరకం మెషినవప్పు దిటో ఆఫీసువెం 64-4-0 65-4-0 వేరుసెనగ నూనె (ఇంగ్లీషు కాండి 500 పౌండు గంది) 1-కి వెక్కు రకం 170-0-0 ఎక్సుపెల్లర్ (పేల్చి టాక్సుతో నవా) 178-0-0 పెంకాయ నూనె 38 పౌండుగం డబ్బా 1-కి స్టాకులేదు కొబ్బరి రాయలు (ఏలేశ్వరకం) 1100-కి 130-0-0. 150-0-0: రెండోరకం కొరడాచేరి 95-0-0. 105-0-0: ఆముదము (మిల్ డిలివరి) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌండుగంది 202-0-0. వక్కెర: కాన్పూరు 51-0-9 51-11-0.

బంగారు, వెండి: నేటి మధ్యాహ్నం 1 గంటకు నవరసు 1-కి (పెద్దరకర) 51-4-0 పెట్టా బంగారు తులం 74-2-0. వీసువెండి తులము 100-కి (రెడి) 129-0-0 తులం వెండి 1-కి 1-5-6. పేల్చటాక్సు ప్రత్యేకం.

న్యూయార్కు దూదిమార్కెటు

న్యూయార్కు, జనవరి 8:

న్యూయార్కు దూది: జనవరి 22.08 / 22.08 మార్చి 22.23/ 22.23 మే 22.15 / 22.15 జూలై 21.86 / 21.87 అక్టోబరు 21.03 / 25.03 డిసెంబరు 20.97 / 20.97 జనవరి 20.92 / 20.92 మార్చి 20.82 / 20.87 మే 20.77 / 20.82.

మిడ్లింగ్ హోదరు	22.56
మార్చి (గరిష్టధర)	22.23
(కనిష్టధర)	22.19

మార్చి వాయిదా ధరలు

నేటిప్రారంభం వెం	22.19
నిన్న ..	22.15
నేటి ముగింపు వెం	22 23
నిన్న ..	22 16

ఇండియన్ బ్యాంకు లిమిటెడ్
(స్థాపితం: 1907)

ఇండియన్ బ్యాంకు 1944 వ సంవత్సరపు లాభ, నష్టాల ఆడిటుకు లోబడి, (ఆడిటు ఎగ్జామినర్లు, పనివారలకు రు 1,83,304-లు బోనసు ఇచ్చిన పిమ్మటను, కంటింజెంట్ అండ్ సింకింగ్ ఫండ్సును ఏర్పాటుచేసిన పిమ్మటను) రు. 14,64,852-9-5 లు నికరలాభము కలిగినది. 1944 సంవత్సరంతో అంతమయిన ఆడిటులకు 10% బోనస్సు కండ్ ఇంటెరిం డివిడెండు మొత్తము రు. 1,44,791-8-5 లు ఇవ్వబడినది రు. 1,50,000 లు రిజర్వ్ ఫండుకు చేర్చబడినది. 1943 వ సంవత్సరము నుండి బ్రాంచీలు రద్దుచేసిన రు 48,226-14-5 లు చేర్చుకోగా నికరలాభమును ఇకపై తాము వినియోగపరచుటకు ఇంకనుమిగిలిన మొత్తము రు. 12, 17,785 0-5 లు.

ప్రకటన

శ్రీ పార్థసారథిస్వామి దేవస్థానము, తిరువల్లిక్కేణి.

ఈ క్రింద కినుపబడిన వారు తత్కాలము ఖాళీగా వున్న బోర్డుమెంబరు స్థానములు నెరపేటికి ఆకేక్షకులు: — (1) శ్రీ ఎమ్. ఎస్. కృష్ణస్ మొదలియార్, 176 లాయిడ్సురోడ్డు, రాయపేట. (2) శ్రీ కే. యి. కృష్ణస్వామి అయ్యంగార్, 5/6 సుంకువార్ వీధి, తిరువల్లిక్కేణి. (3) శ్రీ ఎస్. కృష్ణస్వామిమొదలియార్, 8 బర్కిట్ వీధి, త్యాగరాయనగర్. (4) శ్రీ సి. పార్థసారథినాయకర్, 90 పెద్దవీధి, తిరువల్లిక్కేణి. (5) శ్రీ ఎ రంగనాథ మొదలియార్, 18 పెద్దవీధి, తిరువల్లిక్కేణి. (6) శ్రీ డి. సుందర భాగ్యం మొదలియార్, 395 పైక్రాఫ్టురోడ్డు, పురుసైవాక్కం. (7) శ్రీ టి. ఎ. వరదాచారి, 67 టి పి. కోయిల్ వీధి, తిరువల్లిక్కేణి.

నియమనకాగితములు 10-1-1945 తేది బుధవారము సాయంకాలము 7 గంటలకు సూపర్వైజర్ బోర్డు గారిచే పరీక్షింపబడును.

సూపర్వైజరు బోర్డు ఆఫీసు, తిరువల్లిక్కేణి 7-1-1945 } ఈ.ఆర్. శ్రీరంగాచారి కార్యదర్శి.

Diamond Ready Dyer Dyes fast and shining in Pink, Green, Red, Violet, Yellow, Blue, Lavender, Chocolate, Khaki, Salmon, Black colours. Any 11 cakes by V. P. of Rs. 2/- only.
DIAMOND SOAP CO., Kalyan
(G. I. P. Rly.)

తాల్వార్ 'T' కస్తూరి
వైద్యులు, హకీములు లగాయితు ప్రెసిడెంటు వరకూ 'T' కస్తూరి, మార్కెటులో వున్న అన్ని గంధాల కస్తూరికంటే శ్రేష్ఠమైనదని కనుగొనియున్నారు.
K L TALWAR & BROS, Ludhiana.

ఉచ్చ్వాసము
పేరొందిన చిత్రకోట ఉచ్ఛ్వాసవిద్య మూలిక. నిద్రమహౌషధముద్వారా సంక్రమించినది. దీని 28-1-45 లోపు తాదు తీసికొన్నచో, ఉచ్ఛ్వాసం హత్తిగా నయమగును. ఇంగ్లీషులో వ్రాయుము.
D D. SHARMA, Manager, Sant Seva Ashram, P O. CHITRAKOT, U.P.

సేవలము బాత్యం, తతప్ప
సిల్వర్ ఐడ్రాప్సు (వెండి నీరు)
నమ్మకమైన సంపద్వారులు నూతన మార్గ పద్ధతి గుడ్డమిత్తడి పాత్రలు, పాలపుట్టి, పెట్టెలు, పాలపుట్టి తాళాలు, మొదలు సంపుకొని పగ్గాలు మొదలు పాలపుట్టి వరకు 2-4, పెద్ద రు. 4/- వెండి పాలపుట్టి రు. 10/- పోస్టేజి వేరు 2(2-57)
ప్రతిచోట యేజంట్లు కావాలి.
Sole Distributors :
J. GRANDSON & CO., (U. P.)
Head Office:—Amritsar,







వసంత కుసుమాకరము
మధుమేహము, రాచకురుపులు, జీర్ణసుఖవ్యా

MADURA
LAKSHMI
READYMADEGARMENTS

పై ట్రేడుమార్కు కలిగిన రెడీమేడ్ దుస్తులన్నియు

తప్పక

నాణ్యదనములోను
బాలకాలము మనుటలోను
నాజూకైన పనితనములోను
సాటిలేనివని నమ్మవచ్చును

ఆంధ్రదేశములో ముఖ్యమైన స్థలాలకు ఏజంట్లు కావలెను.
జాబులు యింగ్లీషులో వ్రాయుడు.

The "Lakshmi" Readymade Mfg. Co.,
— LAKSHMI BUILDINGS —
234, Ramnad Road, :: :: MADURA.

నోటీసు

కర్నూలు మునిసిపాలిటీ

1980 సం॥ మద్రాసు జిల్లా మునిసిపాలిటీల ఆక్టులోని దరిమిలా సవరణ కాబడిన 78 (3) సెక్షన్ మొదటి ప్రొవిజో క్రిందన్ను కర్నూలు మునిసిపల్ కౌన్సిలు వారి 7-12-44 వ తేదీ గల నెం॥ 544 రు తీర్మానమును అనుసరించిన్ని యిందుమూలముగా పురప్రజల కందరికి తెలియజేయడమేమనగా కర్నూలు మునిసిపల్ కౌన్సిల్‌వారు 7-12-44 వ తేది జరిగిన మీటింగులో ప్రస్తుతము అమలులో నుండిన వాహనముల బండ్లపై విధింపబడుచున్న పన్నుల రేట్లు ఈ దిగువలా కడపరచిన విధముగా 1-4-45 తేదీ నుండి ఎక్కువచేయుటకు తీర్మానించియున్నారు. సదరు హెచ్చింపుకు ఆక్షేపణ మేమైన యున్నయెడల ఈ ప్రకటన ప్రచురింపబడిన ముప్పది దినములలోగా మునిసిపల్ కమిషనరుగారికి దాఖలు చేయవలెను అట్టి ఆక్షేపణలను కౌన్సిలువారు విచారింతురు.

వాహనములు బండ్ల వివరములు	ప్రస్తుతమున్నరేట్లు	ఎక్కువచేయబడురేట్లు
1. ఒకటి లేక ఎక్కువ జంతువులచే లాగబడుటకు నిర్మింపబడిన రెండు చక్రముల బండి	ఒకటికి రు 3/ అర్ధ సంవత్సరమునకు	ఒకటికి రు 4/- అర్ధ సంవత్సరమునకు
2. స్ప్రింగులు లేక రోలింగు బేరింగులు లేక ట్రోపుడు బండి కొనుటకు టియిరబండి	ఒకటికి రు 2/- అర్ధ సంవత్సరమునకు	ఒకటికి రు 3/- అర్ధ సంవత్సరమునకు

మునిసిపల్ ఆఫీసు,
కర్నూలు ది 4-1-45.

(సం.) సి. పి. సుబ్రమణియన్,
కమిషనర్.

కోతలకు, గాయములకు, బొబ్బలకు, మూలవ్యాధికి, కీళ్లవాతమునకు

సెల్ వెల్సు

రోహిణ్ సాల్వు వాడుడు.

దంతవ్యాధులకు, చినుకల్లనుండి రక్తం కారుటకు, సెల్వెల్సు టూత్ పౌడర్ వాడుడు.

సెల్వెల్సు, మైసూరు.

ఆంధ్రబ్యాంకు లిమిటెడ్

మచిలీపట్టణము

బ్రాంచీలు:-విజయనగరము, కాకినాడ, రాజమండ్రి, ఏలూరు, బెజవాడ, గవర్నరుపేట (బెజవాడ), సామర్లకోట, అనకాపల్లి, గుంటూరు, నర్సారావుపేట, తెనాలి, బ్రాడీపేట (గుంటూరు), చీరాల, రుద్రవరం, వంగోలు, నెల్లూరు, గుడివాడ.

మదరాసు బ్రాంచి త్వరలో 378 ఎన్ప్లనేడ్‌లో తెరువబడును.

హెడ్డాఫీసులోను, బ్రాంచీలలోను, సేవింగ్సు

సిజన్ డిపాజిట్లు

నూటికి తక్కువగా సంవత్సరంలో ఈ దిగువ రేట్ల ప్రకారము తీసుకొనబడుచున్నవి.
3 మాసములకు 2¾% వంతున
4 నుంచి 6 మాసములవరకు 3% వంతున
పదివేలు, అ తకు మించిన మొత్తములను 3¼% వడ్డీ ప్రత్యేకముగా తీసుకొనబడుచున్నవి.
అన్ని డిపాజిట్లు 30—9—45 తేదితో ముగియును.

వారణాసి కృష్ణమూర్తి,
జనరల్ మేనేజరు.

మేలైన నేత! గట్టి చాయ!!

సంక్రాంతి పండుగకు కావలసిన నవీనరకపు

చీరలు
దోవతులు
తువాళ్లు, లుంగీలు
దుప్పట్లు
మొదలగునవి.

ఈ క్రింది అడ్రస్సున దొరకును.

MADURA WEAVERS' CO-OPERATIVE PRODUCTION & SALE SOCIETY Ltd,.
211, EAST MARRET STREET. MADURA.

చర్మసుందరి

గజ్జ, తామర పాడలు
మచ్చలు, సమస్తచర్మవ్యాధులను నివారించును. డబ్బి రుం-8-0.

మోడల్ ఫార్మసీ. ఏలూరు.
ప్రొప్రయిటర్సు- వేంకట్రామ అండ్ కో.,

'సామెత సమస్తాలంకారానికి శోభస్కరమైనది'

డా॥ చిలుకూరి నారాయణరావు ఉపన్యాసం

చెన్నపురి, జనవరి 9: 'సామెతలు' అన్న విషయమును గురించి మొన్న సాయంకాలము ఆంధ్రమహాసభలో ఉపన్యసించుతూ డా॥ చిలకూరి నారాయణరావుగారు క్రిందివిధముగ చెప్పిరి

ఆంధ్రులకు సంబంధించిన సమస్త విషయములను గూడా ఒకచోట ప్రోగుచేసి ప్రకటించవలెననే అభిప్రాయము 1912 నుండి వ్యాప్తిలో ఉంది. ఆంధ్రోద్యమము మూలంగానే ఆంధ్రనాలుకరంగ సంస్కరణము కొరకు దరు, గ్రంథాలయోద్యమప్రచారమునకు కొందరు పూనుకొన్నారు. అన్నిటికంటె ముఖ్యముగ శ్రీకాశీనాథునినాగేశ్వరరావు పంతులుగారు ఆంధ్ర వారపత్రికను, ఆంధ్రపత్రికను స్థాపించారు. ఆంధ్రపత్రిక మూలంగానే ఆంధ్రోద్యమము, ఆంధ్రులకు సంబంధించిన సమస్యలు సైకివచ్చినవి.

ఆంధ్ర భాషోద్యమము అంటే పాఠశాలలో విద్యాబోధన దేశభాషలలో జరుగుటకు ఎక్కువ అవకాశము లుండవను ప్రచారముతో వ్యవహార భాషోద్యమము ప్రబలినది. దానివల్ల భాషకు ఉపద్రవముసంభవిల్లునని యెంచి దాని నరికట్టుటకు ఆంధ్రసాహిత్య పరిషత్తువారు తలపెట్టినారు. ఈపరిషత్తు అమేయముగా, అమోఘముగా కృషిచేసిన దనటానికి సందేహములేదు. సవ్యసాహిత్య పరిషత్తువారు తలపెట్టిన కార్యములలో కొన్ని సఫలమైనవి భాషోద్యమము ఆంధ్రోద్యమములో ఒకభాగమే. భాషాసేవచేయవలెనని మొదటినుంచి నాఆశయము. మాఊళ్లో ఒకవాడు మా వీధిలో నడిచిపోతూంటే ఒకసామెత విన్నాను. ఆసమయంలో ఒక సంకల్పం కలిగింది. తెలుగులో ఉన్న సామెతలను సేకరించి ఒకచోట చేరిస్తే ఇన్నాళ్ళు నేను చేసిన కృషికి ఒక ఫలము కలుగుతుందని నిరంతరంగా రెండేళ్లు పనిచేశాను సామెత ఒక దగ్గర సంపాదించాలంటే దొరికేది కాదు. ఇద్దరూ తగూలాడుకునే చోటికి పోతే ఒకరు ఒక సామెతవదలితే మరొకరు ఇంకొటి గుప్పిస్తారు. జీవితంలో ఉత్సాహం కల్పించడానికి కాని, ఒక భావాన్ని అణచిపెట్టి ఉండడానికి గాని సామెత ముఖ్య ప్రయోజనంగా కనిపిస్తుంది. సామెత సమస్తాలంకార శాస్త్రానికి శోభస్కరమైనదని సిద్ధాంతీకరించుకొన్నాను. అలంకార శాస్త్రానికి మకుటం ఉపమ ఉపమానానికి సామ్యం ముఖ్యము. సామ్యము-సామ్యత శబ్దభేదమే సామ్యత అనేపదము వ్యాకరణ పండితులు ఆమోదించరు. కాని సామాన్య జనంలో ఎక్కువగా వాడుకలో ఉంది. దానినుంచే సామెత వచ్చి ఉండవచ్చు. నేడు ఇటువంటి రూపాలు చాలా ఉన్నాయి. సంస్కృతంలో తప్పు అయినదే చాలవరకు చేరిపోయినది. సామెత పర్యాయ పదాలు నానుడి, జాతీయము, సుద్ది. సామెతకు ముఖ్యలక్షణము సామ్యము. ఉపమాలంకారానికి ముఖ్యంగా సామెతఉండాలి. ఉపమానానికి ఉపమేయము ఉండాలి. సాదృశ్యం ఉండాలి. వాచకము శబ్దము ఉండాలి. ఇవన్నీ ఉంటేనే అది పూర్ణోపమ అవుతుంది. ఈ పూర్ణోపమ సామెతలో కనిపిస్తుంది. పక్షికి ఏరీతిగా రెండురెక్కలు ఉంటాయో అదేరీతిగా ఇంగులోనూ రెండుభాగాలు ఉంటాయి. రెండుభాగాలు కలిసి ఒక సామెత అవుతుంది. ఈ ప్రక్క ఆప్రక్క ఒకరక్తిపాటు ఉంటుంది. కాని లోకంలో రెండుభాగాలు కలిసినవేగాక ఇతర విధములైన సామెతలు కూడా నిత్య వ్యవహారంలో అమలులో ఉన్నాయి. ఈ జాతీ మూలను కవులుకావ్యాల్లోనూ, ప్రబంధాల్లోనూ వాడుతూ ఉంటారు. అంతవరకూ వారి గ్రంథాలకు తేజస్సు, ఓజస్సు కలుగుతూ వస్తుంది. కాని మన ప్రబంధాల్లో మన సామెతలకు ఎక్కువ ప్రచారము కలగలేదు. శబ్దచాతుర్యం, సమాసాలు, అలంకారాలకే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు. ఆంధ్ర వాఙ్మయంలో చేమకూర వెంకటకవి ఈసామెతలను ఎక్కువ వాడినారు. అయినా సారంగధరచరిత్ర, విజయవిలాసాలో ప్రోగుచేస్తే 50 కి మించి ఉండవు. ముద్దుపళని రాధికాసాంత్వనం, తర్వాత రుక్మాంగదచరిత్ర మున్నగు వాటిలో గూడా సామెతలు ఎక్కువగా ఉన్నాయి. పిటిలో గూడా 20, 30, మహా ఉంటే 50 కి మించిలేవు. ఇప్పటికాలపు కవులలో తిరుపతి వెంకటకవులు ఎక్కువగా వాడారు. ఇందులో Literal Proverbs అనీ, Current Proverbs అనీ ఉన్నాయి. మొదటిరకానివి గ్రంథస్తమై ఉంటాయి. రెండవరకం సామెతలు నిత్యవ్యవహారంలో ప్రజల నోళ్లలో ఉంటాయి. వాటిని అర్థాంతరన్యాసంలోకి వాడినవారున్నారు. 'సమకాలము వారలు మెచ్చలేదా' అంటాము కాని 'ఏగతి రచియించిరో' అనేది పదిపేస్తూ ఉంటాము. గ్రంథములోఉన్న అర్థాంతరన్యాసమునకు, సామాన్యసామెతలకు చాలా భేదముఉంది నిత్యజీవితంలో ఉండే సామెతను ప్రకరణానుకూలంగా వాడుకుంటూ ఉంటారు; గ్రామాల్లో నలుగురు చేరి చోటు వగాని, పెళ్లిళ్లు జరిగే చోటుగాని, నలుగురు చేరే చోటుగ ఎక్కడికిపోయినా ఈ సామెతలకు ఎక్కువ ప్రచారము కలుగుతూ ఉంటుంది ప్రతి శాఖవారికి ప్రత్యేకమైన సామెతలున్నాయి. 'బాపన నేద్యం బట్టాంచేటు' అని కృషీవలు డంటాడు. 'బాపనేద్యం బంగారు నేద్యం' అని వీరంటారు. ఇవన్నీ ఒకచోట దొరికేవి కావు. ఇది ఒకరుగాని, కొందరుగాని కూడి పని పెట్టుకు చెయ్యవలసిన పని. ఇంగుకు నేను పూనుకున్నాను. గ్రీష్మ ఆహారములు మాని రెండేళ్లూ ఇదే పనిగా ఉన్నాను. లక్ష సామెతలు సేకరించ దలచాను. అని మొదట ఆంధ్రపత్రికలో ప్రకటించాను ఈ కృషిలో ఆంధ్రదేశీయులు నాకు సహాయంచేశారు. ఆంధ్రపత్రిక వారు నాకు చాల సహాయముచేశారు. ఆంధ్రపత్రికలో నా యీ సంకల్పాన్ని వివరంగా తదవతడవకు ప్రకటించటంవల్ల అందరికీ తెలిసి మారు మూలపల్లెలనుంచి గూడా పంపించారు. ఒకొక్కరు 200, 300, 2 వేల దాకా కూడా పంపించారు. మొత్తంమీద 1 లక్ష 25 వేలు చేర్చాను. ఇందులో కొన్ని పునరుక్తులుండవచ్చు 25 వేలు పోయినా లక్ష అయినా నిస్సందేహంతయనే సంకల్పం. ఇంకా ప్రతిరోజూ నాకు అవి చేరుతూనే ఉంటాయి. దీనివల్ల తేలిందేమంటే. ఒక మహత్కార్యం ఒకజ్ఞానాన్ని గూర్చి దీక్షతో పనిచేసేవారుంటే ఆంధ్రదేశంలో సహకారం ఏమాత్రంకొరవడదని తేలిపోయింది. ఇది నేను గుర్తించిన విషయం. ఇల్లాగే ఇతర ఆంధ్రోద్యమ సందర్భంలో గూడా జరుగగలదు.

అశ్లీలాలు అయిన సామెతలెన్నో ఉన్నాయి. అవిగూడ సందర్భశుద్ధిగా సవరించి చేర్చటంమంచిదని నా అభిప్రాయం. అవి అవయవాలు వాటికి సంబంధించి ఉంటాయి. తగినరీతిగా సవరిస్తే, ఆశక్తి, శోభ్రు పోవు.

ఇక నేను జానపదాలు సేకరించదలచుకున్నాను. ఇదీ అనితకష్టమైనపని. తంటాలుపడాలి. ఇవి సాధారణ మానవజీవితానికి సంబంధించినవి. ఇవి సేకరిస్తే యెంతో ప్రయోజనం ఉంటుంది. ఇందులో ఎంతవరకు కృతకృత్యుడనౌతానో చెప్పలేను. యీ అవకాశాలను మటుకు మనం విడచిపుచ్చుకోరాదు."

కొన్ని ప్రశ్నలకు సమాధానం చెబుతూ సంస్కృతంలో లోకోక్తులు అనేవి 2 వేలు వేశారనీ, తెలుగులోనూ వెయ్యి, 15 వందలమించి అచ్చులో చూడలేదనీ, పాశ్చాత్య దేశభాష లన్నిటిలో ఇల్లాంటి సామెతల సంపుటాలు పూర్తి అయినవనీ, భారతదేశంలో ఆంధ్రులదే ప్రథమ యత్నమనీ, దీన్ని పాంతం చెడ్డం చేభారం ఆంధ్రులకంటేనే అన్నారు.

లయోలా కళాశాల తెలుగు లెక్చరరు శ్రీ ఆకొండి పరబ్రహ్మశాస్త్రిగారు 'సామ్యత' అంటే తాము ఒప్పలేమనీ, సామ్యతపైనుంచి సామెత వికృతరూపం అయితే కావచ్చునేమో అనీ, డా॥ నారాయణరావుగారు ఎంతో కృషిచేసి సవాలక్ష సామెతలు ప్రోగుచేయుట ప్రశంసనీయమనీ, వారిఉద్యమం సఫలం అవుతుందని ఆశిస్తున్నట్లు, ఆంధ్రులంతా వారికి చేయూత నివ్వాలన్నారు.

మిలిటరీ సామాన్లు ఉన్నందుకు

వర్తకునికి కఠినశిక్షలు

విశాఖపట్నం, జనవరి 6: మిలిటరీ సామానులను అక్రమముగా తమ స్వాధీనములో ఉంచుకొన్నందుకు విశాఖపట్నం పోర్టు పోలీసువారికి దొరికిపోయి ఉంచబడిన కోట అప్పన్న కోట కామరాజు అను వర్తకులకేసు ఎడిషనల్ ఫస్టుక్లాసు మేజస్ట్రేటు శ్రీ డి సూర్యనారాయణ బి. ఎ గారు విచారణచేసి కోట అయ్యప్పకు సెక్షను 3 రిడ్డి సెన్స XXXIII ఆఫ్ 43 క్రింద 5 నెలల కఠినశిక్షయున్నూ, రు 500 ల జరిమానా లేక 4 నెలల కఠినశిక్షయున్నూ, వసతిగృహములో చోరీ కాబడిన సొత్తును పుచ్చుకొన్న నేరము క్రింద సెక్షను 380, 411 ఐ పి. సి ప్రకారం రు 500 ల జరిమానా లేక 4 మాసములు కఠిన శిక్షయున్నూ, శిల్లర నాణెములను తనకు కావలసిన వాళ్లకంటే ఎక్కువగా ఉంచుకొన్న నేరముక్రింద సెక్షను 90 (2) (డి) & 90 (3) డిఫెన్సు ఆఫ్ ఇండియా రూల్సు క్రింద రు 500 ల జరిమానా లేక 4 మాసముల కఠినశిక్ష యున్నూ విధించిరి. రెండవ ముద్దాయి అయిన కోట కామరాజును పై నేరముల క్రింద నిరపరాధియని విడుదలచేసిరి.

శత్రువునకు సహాయపడు అంశములను ఉత్తరములలో వ్రాసినందు నేరముక్రింద ఎస్. సూర్యనారాయణగారికి రు 200 ల జరిమానా లేక రెండు మాసములు కఠిన శిక్షయున్నూ, ఎస్. విశ్వనాథంగారికి 3 వారముల కఠినశిక్షయున్నూ, ఎర్రు తమ్మయ్య నాయుడుగారికి 6 వారముల కఠినశిక్షయున్నూ, సెక్షన్ 38 (1) (ఎ) & (బి) 38 (5) డిఫెన్సు ఆఫ్ ఇండియా రూల్సు ప్రకారం ఎడిషనల్ ఫస్టుక్లాసు మేజస్ట్రేటు శ్రీ డి సూర్యనారాయణ బి ఎ. గారు విధించిరి.

శ్రీ రాములు నాయుడు బామీను నిరాకరణ

చెన్నపురి, జనవరి 9 లక్ష్మీకాంతం హత్యాకేసు సందర్భంలో అరెస్టు అయిన శ్రీ కె శ్రీరాములు నాయుడు రిజర్వు చేసిన జామీను కోరగా న్యాయమూర్తి పాటిల్ గారు నిరాకరించారు

శ్రీ గణపతిస్ జ్వరహరి

శ్రీ పరిశ్రమము చ్చు విడువగం అన్ని జ్వరములందు గ్యారంటీగా కుదుర్చును. పెం 1 రు॥ సీసా 1-8 రు 1/- పోస్టేజి రెండు ఆణాలు. వారికి 0-10 0

డాక్టరు వూట్ల పాపయ్య,
కీబోలు, గుంటూరు లేదా, బ్రాంచి: చీరాల

మనసారవందిని

కళలు, అంటు, గనేరియాకు వజ్రాయుధం, అనపాన నందిని సహా రూ 2—8—0 పి. ఇ ఏ. అండ్ కో., చెన్నపురి, నెల్లూరు

10.1-45 Telegram Address — "DOVE MARK" ఫ్యాక్టరీ:— తిరుచినాపల్లి.

పావురంమార్కు వజ్రములు



నాణ్యమైన వస్తువు: సరసమైన ధర.

కోరినవారికి క్యాటలాగు ఉచితము.

జి. బాలకృష్ణనాయుడు అండ్ కో.,
పరాపువ్యాపారము,
బిగ్ బజారు, :: తిరుచినాపల్లి.

సంక్రాంతి ప్రదర్శనము

KARDAR PRODUCTIONS

కర్దార్సు సంగీత హాస్యచిత్రం

సంజోగ్

(హిందీ)

హాస్యచక్రవర్తి ఘైన

చార్లీ, మరియు మిస్ మెహతాబ్, వస్తి, ఉల్లాస్

మొదలైన తదితర నటీనటు వర్గము పాల్గొన్న చిత్రము.

12—1—45 నుండి

బెజవాడ ... ... సరస్వతీ పిక్చర్ ప్యాలెస్

దిగువ కేంద్రములలో విడుదలకై నిరీక్షింపుడు

రాయల్ పిక్చర్ ప్యాలెస్ ... ... బల్లారి
వెల్లింగ్టన్ ... ... మద్రాసు
సరస్వతి ... ... గుంటూరు

డిస్ట్రిబ్యూటర్లు:

కపూర్ చంద్ అండ్ కో,
బెంగుళూరు సిటీ.



మీరు 'పిఎస్‌జి' మార్కు సామానువాడినప్పుడెల్ల, అది యిండియన్ ప్రొడక్టని నమ్ముడు. ప్రతి విడిభాగము పిఎస్‌జి వర్క్సులో తయారై బాగా పరీక్షింపబడినది.

పిఎస్‌జి ప్రొడక్టులలో కొన్ని యిచట చూపబడినవి. అవి ఉత్తమ ప్రమాణములో మంచి డిజైను, నిర్మాణము కలిగి, అవి ఉద్దేశింపబడిన పనులను బాగా నెరవేర్చును. ఈ ప్రొడక్టులన్నియు అన్ని ముఖ్యమైన భాగాలకు స్వతంత్రంగా ఆధారపడగలవి.

మేము తయారుచేయు ప్రొడక్టుల క్యాటలాగునకు వ్రాయుడు.



పిఎస్‌జి & సన్సు ధారిటి యిండస్ట్రియల్ యిన్‌స్టిట్యూట్, పీలమేడు, కోయంబత్తూరు.

Edited, Printed & Published by S.SambhuPrasad at the Andhra Patrika Press, 7 Thambu Chetty St., Madras